అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
శుక్రవారం 13 జనవరి 2023

చెక్కుల పంపిణీ

నవతెలంగాణ- ఆలేరు టౌన్/ఆలేరురూరల్



యాదగిరిగుట్టలో లబ్దిదారులకు ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి గురువారం సీఎం రిలీఫ్ ఫండ్, ప్రసూతి సంబంధిత చెక్కులను బీ ఆర్ ఎంకేవీ పెయింటర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఫంగ కిషన్ తో కలసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ గడ్డమీది రవీందర్ గౌడ్, ఆలేరు మున్సిపల్‌చైర్మెన్ వస్పరి శంకరయ్య,పెయింటర్ సంఘం నాయకులు కందుల నరసింహారావు, పాంగ దశరథ, కందుల రామచంద్రయ్య, నర్రా రమేష్,సుంచు మహేందర్, గోవర్ధన్ , మల్లేశ్ పాల్గొన్నారు .

45వ రోజుకు భూ నిర్వాసితుల దీక్షలు

నవతెలంగాణ -భువనగిరిరూరల్

మండలంలోని బస్వాపురం రిజర్వాయర్ బిఎన్ తిమ్మాపురం భూనిర్వాసితులరిలే నిరాహార దీక్షలు గురువారం 45వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పిన్నం లతా రాజు, ఎంపిటిసి ఉడుత శారద ఆంజనేయులు యాదవ్ లు మాట్లాడుతూ భూ నిర్వాసితుల సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ ఉప సర్పంచ్ దర్శన్ రెడ్డి, మాజీ సర్పంచ్ రావుల అనురాధా నందు, ఎడ్ల మల్లారెడ్డి, లింగారెడ్డి, శివానంద్, బాలయ్య, రాములు, డొంకెన రాజు, సాయి,, జమాల్, అష్రాఫ్, ఆగాచారి , పిన్నం పాండు, దశరథ, సుధాకర్ కుశంగల సిద్ధులు, గజ్జి జగ్గయ్య, జిన్న నరసింహ, కిష్టయ్య కుచ్చుల కొమురయ్య , గ్రామస్తులు పాల్గొన్నారు.



నేటి నుంచి.. సంక్రాంతి సెలవులు

కిక్కిరిస్తున్న రైళ్లు, బస్సులు

- ప్రయివేట్ ట్రావెల్స్‌ను ఆశ్రయిస్తున్న ప్రయాణికులు
- టోల్‌గేట్ల దగ్గర ట్రాఫిక్ జామ్

నవతెలంగాణ-నల్లగొండ

సంక్రాంతి పండుగకు ముందు రెండో శనివారంతో కలిపితే నాలుగు రోజులు సెలవులు. సాధారణంగానే సంక్రాంతి, దసరా పండుగలకు ఊరెళ్లే ప్రయాణికులతో రైళ్లు, బస్సులు కిటకిటలాడతాయి. ప్రత్యేకించి సంక్రాంతి పండుగ జరపుకునేందుకు కోస్తాంధ్రలోని దూర ప్రాంత రెగ్యులర్ రైళ్లలో రెండు నెలల క్రితమే రిజర్వేషన్లు పూర్తవడంతో పాటు అదనపు ఛార్జీలతో నడిపే ప్రత్యేకరైళ్లలో సీట్లు నిండిపోయాయి. వీటిలో చాలా రైళ్లలో నిరీక్షణ జాబితా (వెయిటింగ్ లిస్ట్) పరిమితి కూడా దాటిపోయింది.

బెర్తు, సీటు దొరక్కపోయినా నిల్చొనైనా వెళ్దామనుకున్నా టికెట్లు బుక్ చేసుకునే పరిస్థితి లేదు. దీంతో సంక్రాంతికి సొంతూరుకు వెళ్లడమెలా అని ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. నల్లగొండ మిర్యాలగూడ, రైల్వే స్టేషన్లు సంక్రాంతికి ఊళ్లకు వెళ్లే తెలుగు రాష్ట్రాల ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. శుక్ర, శనివారం ప్రయాణికుల రద్దీ మరింత పెరగనుంది.

రెగ్యులర్ రైళ్లకు అదనంగా ప్రత్యేక రైళ్లను నడుపుతున్నామని రైల్వేశాఖ చెబుతున్నా రద్దీకి ఇవి ఏమాత్రం చాలడం లేదు. 12, 13తేదీల్లో సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం వైపు వెళ్లే జన్మభూమి, విశాఖ, గరీబ్‌రథ్, ఎల్‌టీటీ, ఈస్ట్‌కోస్ట్ రైళ్లలో రిజర్వేషన్ రిగ్రెట్ (వెయిటింగ్ లిస్ట్ దాటి)కు చేరుకుంది. హంసఫర్, విశాఖపట్నం ప్రత్యేకరైళ్లలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. 12న రాజమహేంద్రవరానికి 4 ప్రత్యేకరైళ్లు సహా 17, 13న ఒకటి ప్రత్యేకరైలు సహా 13 రైళ్లు ఉన్నా అన్నింట్లో నిరీక్షణ జాబితా దాటింది. కాకినాడకు వెళ్లే రెగ్యులర్, ప్రత్యేకరైళ్లలోనూ ఇదే పరిస్థితి. 11, 12 తేదీల్లో ముందస్తు రిజర్వేషన్ అవసరం లేని జనసాధారణ్ రైళ్లు రెండు నడపడం ఒక్కటే ఊరట. నెల్లూరు, గూడురు వైపు వెళ్లే రైళ్లలోనూ నిరీక్షణ జాబితా వందల్లో ఉంది.

జనరల్ బోగీల్లో ఇబ్బందికరంగా ప్రయాణం...

నల్లగొండ వైపు నుంచి విశాఖపట్నం, కాకినాడ, గూడూరు వైపు బుధ, గురువారాల్లో వెళ్లిన..శుక్ర, శనివారాల్లో వెళ్లే ప్రత్యేకరైళ్ల సంఖ్య చూస్తే సగటున నాలుగైదు రైళ్లు మాత్రమే ఉన్నాయి. మిగిలిన రైళ్లు చాలావరకు పండగ ముగిశాక, తిరుగు ప్రయాణమూ ముగిసిన తర్వాత ఉన్నాయి. దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో కర్ణాటక, మహారాష్ట్ర పరిధిలో తిప్పే రైళ్లను..కేరళ, ఇతర రాష్ట్రాలకు పండగలతో సంబంధం లేకుండా నడిపే వీక్లీ ప్రత్యేకరైళ్లను ఈ జాబితాలో కలిపేసింది. మరోవైపు రిజర్వేషన్ బోగీల్లో నిరీక్షణ జాబితా టికెట్లు దొరికే పరిస్థితి లేకపోవడంతో మిగిలింది జనరల్ బోగీలే. సాధారణ రోజుల్లోనే సీటు దొరకని ఈ బోగీల్లో ఇప్పుడు మరింత ఇబ్బందికరంగాగా మారింది. ఎప్పటిలాగే ఈస్ట్‌కోస్ట్ రైల్వే ఈసారి కూడా అదనపు రైళ్లు నడపడం లేదని ప్రకటించింది.


ప్రయివేట్ ట్రావెల్స్‌ను ఆశ్రయిస్తున్న ప్రయాణికులు...

ఆర్టీసీ బస్సుల్లోనూ రెగ్యులర్‌తోపాటు 50 శాతం అదనపుఛార్జీలతో నడిపే ప్రత్యేక బస్సుల్లోనూ 12, 13తేదీల్లో వెయిటింగ్ లిస్ట్ (ఒక్కో బస్సులో గరిష్ఠంగా ఐదు టికెట్లు) పరిమితి దాటింది. అటు ఆర్టీసీలో, ఇటు రైళ్లలో టికెట్లు దొరక్క ప్రయాణికులు ప్రైవేట్ బస్సులను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదనుగా వారు మూడొంతుల ఛార్జీలు పెంచి ప్రయాణికుల జేబులకు చిల్లు పెడుతున్నారు.

టోల్‌గేట్ల దగ్గర ట్రాఫిక్ జాం...

నల్గొండ జిల్లాలోని చౌటుప్పల్ మండలం పంతంగి, నకిరేకల్ - సూర్యాపేట టోల్ ప్లాజాల వద్ద భారీగా వాహనాల రద్దీ నెలకొంది. దీంతో పెద్దఎత్తున ట్రాఫిక్ జాం అయింది. నేషనల్ హైవేపై పంతంగి, నకిరేకల్ - సూర్యాపేట టోల్ ప్లాజాలు ఏర్పాటుచేశారు. దీంతో కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. హైదరాబాద్‌లో స్థిరపడ్డ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాసులు మొత్తం ఈ టోల్‌గేట్ల మీదుగానే వెళ్లాలి. దీంతో రహదారిపై వాహనాల రద్దీ పెరిగింది. ప్రస్తుతం శుక్రవారం నుంచి సంక్రాంతి పండుగ సెలవులు ఇవ్వడం, శనివారం రెండో శనివారం సెలవు కావడంతో ఇక పండుగకు సొంత ఊళ్ళకు పెద్దఎత్తున తరలి వెళుతున్నారు. దీంతో టోల్ ప్లాజాల వద్ద ట్రాఫిక్ జామ్ అయ్యింది.

కూలీ పోరాటాల పోత్తిలి.. పేదల పెద్ద మనిషి .. రోడ్డ అంజయ్య



- ఎత్తున జెండా దించక...ఎర్ర జెండా ఒడిలోనే తుది శ్వాస విడిచి
- ఉద్యోగం వదిలి రంగన్న అనుచరుడిగా కమ్యూనిస్టుగా కొనసాగిన రొడ్డ
- నేడు పంతంగి లో స్మారక స్తూపవిష్కరణ
- హాజరు కానున్న సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు చేరుపల్లి సీతారాములు

నవతెలంగాణ - చౌటుప్పల్‌రూరల్

నిజాయితీకి రూపమిస్తే...పేదల పోరాట జెండాలో చూస్తే అతని రూపమే గుర్తొస్తది.ఆయనే సీపీఐ(ఎం)చౌటుప్పల్ నేత రోడ్డ అంజయ్య. చిన్ననాటినుండే ఎర్రజెండా ఎత్తాడు. బిహెచ్ఈఎల్ లో ఉద్యోగంలో చేరి కొంత కాలం పని చేశాడు. కందాల రంగారెడ్డి అనుచరుడిగా సీపీఐ(ఎం)లో చేరాడు.ఉద్యోగం వదిలి ఉద్యమ బాట పట్టాడు. పేద ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేశాడు. కూలీ సంఘం నాయకుడిగా రామన్నపేట, మునుగోడు, భువనగిరి ప్రాంతాల్లో ఉద్యమాలు నిర్వహించాడు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య, కే.కృష్ణమూర్తి లను ఆదర్శంగా తీసుకొని కమ్యునిస్ట్ పార్టీలో పని చేశాడు.ఉద్యమ బాట పట్టింది మొదలు ఏనాడు వెనకడుగు వేయకుండా తుది శ్వాస ఎర్ర జెండా ఒడిలోనే వదిలిన ఉద్యమ శీలి రోడ్డ అంజయ్య.



చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో రోడ్డ లచ్చమ్మ - సాయన్న దంపతుల మూడో కుమారుడు.దళిత కుటుంబంలో పుట్టిన అంజయ్య చదువుల్లో మేటి.ప్రాథమిక విద్య పంతంగిలో చదివి, ఇంటర్మీడయట్ హైద్రాబాద్ లో హాస్టల్ లో ఉంటూ చదువుకున్నాడు.డిగ్రీని మాత్రం దూర విద్య ద్వారా 2009లో పూర్తి చేశాడు.పొలిటికల్ సైన్స్ లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ సైతం పూర్తి చేసి చదువు పట్ల తనకున్న ఆసక్తిని ప్రదర్శించారు.

ఉద్యోగం వదిలి .....ఉద్యమంలోకి..

హైదరాబాద్ లో ఇంటర్ చదవగానే బిపిఎల్ కంపెనీలో ఉద్యోగం వచ్చింది. కొద్దికాలం అందులో పని చేశారు. సెలవు దినాల్లో స్వగ్రామానికి వచ్చిన సమయంలో అమరజీవి కామ్రేడ్ కందాల రంగారెడ్డి పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్త కమ్యూనిస్టు పార్టీలోకి చేరేలా చేసింది. ఉద్యోగం వదిలి పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం పనిచేయడానికి ఎర్రజెండా ఉద్యమానికి అంకితమయ్యారు. తన కుటుంబముతో పార్టీ కార్యాలయంలోనే ఉంటూ సిపిఎం ఉద్యమాన్ని రామన్నపేట తాలూకాలో విస్తరించడానికి కృషి చేశారు. పార్టీ పత్రిక ప్రజాశక్తి పేపర్ను స్వయంగా సైకిల్ పై తిరిగి పాఠకులకు చేరవేసిన కమిట్మెంట్ కార్యకర్త రోడ్డ అంజయ్య.

పార్టీలో ఎంత ఎదిగిన... ఒదిగి ఉండే గొప్ప నాయకుడు

పుచ్చలపల్లి సుందరయ్య, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు కృష్ణమూర్తి లను ఆదర్శంగా తీసుకొని ఈ ప్రాంతంలో కూలి పోరాటాలు నిర్వహించారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నివాసం ఉంటూ నాడు పార్టీ కార్యాలయ స్థలం కాపాడడంలో కీలక పాత్ర పోషించారు. పార్టీలో అనేక స్థాయిల్లో పదవులు చేపట్టినా కూడా నిరాడంబరంగా జీవితాన్ని ఎస్ లింగోటం సింగిల్ విండో చైర్మన్ గా పనిచేసి రైతుల మన్ననలుపొందాడు.చౌటుప్పల్ మండల కార్యదర్శిగా సుదీర్ఘకాలం పనిచేశారు. వ్యవసాయ కార్మిక సంఘం ఉమ్మడి రాష్ట్ర కమిటీ సభ్యుడిగా కొనసాగారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక యాదాద్రి భువనగిరి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడిగా పనిచేస్తూ సంగారెడ్డి లో జరిగిన సంఘం రాష్ట్ర కమిటీ సమావేశంలో చురుకుగా పాల్గొన్న రోడ్డ అంజయ్య, రాష్ట్ర కమిటీ సమావేశాల్లో జిల్లా ఉద్యమ నివేదిక ప్రవేశపెడుతూనే ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. ఇది గమనించిన రాష్ట్ర నాయకత్వం చికిత్స కోసం నిమ్స్ హాస్పటల్ కు తరలించారు. ఆ లోపే తుది శ్వాస విడిచి అమరుడయ్యాడు.

- పార్టీ నిబద్ధతకు నిలువెత్తు రూపం అంజయ్య...

చిన్ననాటి నుండి పార్టీలో ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా తట్టుకొని, పేదరికంనీ సైతం ఎదుర్కొని సీపీఐ(ఎం) కోసం నిలబడ్డారు. తన ఇద్దరు కూతుర్లకు, కొడుకుకు హంగు ఆర్భాటాలు లేకుండా పార్టీ పద్ధతుల్లో వివాహం జరిపించారు. పార్టీ లైన్ తూచా తప్పకుండా పాటించడంలో అంజయ్యకు సాటి లేరనడంలో అతిశయోక్తి లేదు. చౌటుప్పల్ మండలంలో పార్టీ ఉద్యమాన్ని చింతల భూపాల్ రెడ్డి సహచరుడిగా బండికి ఇరుసులాగా పనిచేశారు. చౌటుప్పల్ మండలం జడ్పిటిసి గా పోటీ చేసి ప్రత్యర్థులు కోట్ల రూపాయలు వెదజల్లినా కూడా రూపాయి ఖర్చు పెట్టకుండా 3000 ఓట్లకు పైగా సాధించారు. తుది శ్వాస వరకు ఎర్రజెండా నీడలోన పనిచేస్తూ, ఎర్రజెండా ఒడిలోనే ఒరిగిన రోడ్డ అంజయ్య స్మారక స్తూపం స్వగ్రామం పంతంగిలో నేడు ఆవిష్కరించనున్నారు. ఈ ప్రాంత సిపిఎం ఉద్యమంలో కీలక పాత్ర పోషిస్తున్న పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు స్మారక స్థూపాన్ని ఆవిష్కరిస్తారు. అంజయ్య ఆత్మీయులు, వాపక్షవాదులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి అంతటి అశోక్ కోరారు.




కంటి వెలుగుపై మంత్రి హరీశ్‌రావు వీడియోకాన్ఫరెన్స్

నవతెలంగాణ- భువనగిరిరూరల్ /సూర్యాపేట

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు , వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ రిజ్వి, కమిషనర్ శ్వేత లతో కలిసి కంటి వెలుగు క్యాంపుల నిర్వహణ పట్ల తీసుకోవాల్సిన చర్యలపై గురువారం అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ లో యాదాద్రిభువనగిరి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి రెండవ విడత కంటి వెలుగు ఏర్పాట్లను వివరించారు. జిల్లాలో మొత్తం 8 లక్షల, 80 వేల,199 మందికి కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు, ఇందుకు గాను గ్రామ స్థాయిలో 27 టీములు, పట్టణ స్థాయిలో 7 టీములు కలిపి మొత్తం 34 టీముల ఏర్పాటుతో 525 కేంద్రాలలో కంటి పరీక్షలు నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 7 న జిల్లా మంత్రి ఆధ్వర్యంలో ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి ప్రజా ప్రతినిధులు, అధికారులతో అవగాహనా సదస్సు నిర్వహించుకున్నట్లు తెలిపారు.. 34 టీముల ఏర్పాటుతో ప్రతిరోజు 300 మందిని కంటి పరీక్షలు చేసేలా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 23 ఏ.ఆర్. మిషన్లు, 23 ట్రయల్ బాక్సులు, 32 ట్రయల్ ఫ్రేమ్స్ జిల్లాకు వచ్చాయని తెలిపారు. జనవరి 18 నుండి వచ్చే జూన్ 23 వ తేదీ వరకు 100 రోజుల పని దినాలలో కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ మల్లికార్జునరావు, వైద్యాధికారులు పాల్గొన్నారు.

సూర్యాపేట :జిల్లాలలో 2వ విడత కంటి వెలుగువెలుగు కార్యక్రమాన్ని



53 బృందాలతో నిర్వహిస్తున్నామని కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అన్నారు.గురువారం కంటి వెలుగు క్యాంపుల నిర్వహణ పట్ల తీసుకోవాల్సిన చర్యల పై అన్ని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 53 బృందాల ద్వారా కంటి వెలుగు నిర్వహిస్తున్నామని, అవసరమైన సామగ్రి అందుబాటులో ఉందన్నారు.ట్యాబులను సాఫ్ట్‌వేర్‌తో సిద్ధం చేశామన్నారు.అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌ఓ కోటాచలం, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



ఆహార సబ్సిడీలను ఎత్తేస్తే మోడీకి పతనం తప్పదు

- వ్యకాస రాష్ట్ర అధ్యక్షులు జి. నాగయ్య

నవతెలంగాణ-నల్లగొండ

ఆహార సబ్సిడీలను ఎత్తివేస్తే మోడీ ప్రభుత్వానికి పతనం తప్పదని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య అన్నారు. గురువారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం నల్లగొండలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన వెంకులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఆహార సబ్సిడీలపై కోతలు పెట్టాలని చూస్తుందని, వెంటనే ఆ విధానాన్ని వెనక్కి తీసుకోవాలని మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోడీ తప్పుడు విధానాల వల్ల నిత్యావసర వస్తువుల ధరలు అడ్డూ అదుపు లేకుండా విపరీతంగా పెరుగుతున్నాయని, వాటిని అరికట్టడంలో బీజేపీ ప్రభుత్వం విఫలమయ్యిందన్నారు. నిరుద్యోగ యువతకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇచ్చి ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేసి అర్హులైన వారందరికీ ఉపాధి కల్పిస్తామని చెప్పి ఎనిమిదేండ్లు గడుస్తున్నా కొత్త ఉద్యోగాలు కల్పించక పోగాప్రభుత్వ రంగ సంస్థలను మూసి మరికొన్ని అమ్మేసి ఉపాధి లేకుండా చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు పండించిన పంటకు కనీస మద్దతు ధర చట్టం తెచ్చి, రైతుల రుణాలన్నీ మాఫీ చేయాలని, ముఖ్యంగా ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణను ఆపాలి, కనీస వేతనాలు అమలు చేయాలి, లేబర్ కోడ్‌లనురద్దు చేయాలని డిమాండ్ చేశారు. పోరాటాల ఫలితంగా వచ్చిన ఉపాధిహామీ చట్టానికి కేంద్ర బడ్జెట్‌లో రెండు లక్షల కోట్లు కేటాయించి , పట్టణంలో అమలు చేసి పట్టణ పేదలను అదుకోవాలన్నారు. 2006 ఆటవీ హక్కుల చట్టం ప్రకారం హక్కు పత్రాలు ఇచ్చి గిరిజన రైతులపై దాడులు ఆపాలని, రైతులకు 2011చట్ట ప్రకారం రుణ అర్హత కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు 2013లో వ్యవసాయ కార్మికులకు కనీస వేతనం జీవో ఇచ్చిందని, అప్పటి జీవో నేటికి బీఆర్ఎస్ ప్రభుత్వం మార్పు చేయలేదన్నారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా రెండేండ్లకోసారి కనీస వేతన జీవో సవరణ చేసి రెవెన్యూశాఖ అధికారుల పర్యవేక్షణలో గ్రామాల లో అమలు చేయాల్సి ఉన్నా ప్రభుత్వం నిర్లక్ష్యం వలన కూలీలకు అన్యాయం జరుగుతుందన్నారు. వెంటనే నూతన జీవోను తెచ్చి రోజు కూలీ రూ.600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారి ఐలయ్య, ఆఫీస్ బేరర్స్ దండంపల్లి సరోజా, పిల్లుట్ల సైదులు, చింతపల్లి లూర్దుమారయ్య మన్యం బిక్షం, గండమల్ల రాములు, చెరుకు పెద్దులు, ఉడుగుండ్ల రాములు, తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-గరిడేపల్లి



దీర్ఘ కాలికంగా అపరిష్కృతంగా ఉన్న మధ్యాహ్నం భోజనం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా నాయకులు షేక్‌యాకుబ్ డిమాండ్ చేశారు.మండలకేంద్రంలో గురువారం మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను ఆయన తెలుసుకుని మాట్లాడారు.రాష్ట్రవ్యాప్తంగా 25 వేల పాఠశాలలో 24 లక్షల మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని వండిస్తున్న కార్మికులకు ప్రభుత్వం వెట్టి చేయిస్తుందన్నారు.పెరిగిన ధరలతో పోలిస్తే కేటాయించిన బడ్జెట్ సరిపోవడం లేదని, పెరుగుదలతో కార్మికులు పెరుగుదలతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.పాత మెనూ చార్జీలతో అవసరమైన సరుకులు కొనుగోలు చేయాల్సి వస్తుందన్నారు.ఒకటి నుంచి ఐదో తరగతి విద్యార్థికి రోజుకు రూ.4.97, 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు ఒక్కో విద్యార్థికి రోజుకు రూ.7.45 ఇస్తున్నారని, బియ్యం మాత్రమే ప్రభుత్వం సప్లై చేస్తూ గుడ్డుకు ఒకరోజు ఐదున్నర ఒకరోజు 6:30 ఈ విధంగా రేట్లు పెరగడం వలన కార్మికులు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారన్నారు.వారానికి మూడు గుడ్లు పెట్టాలని అధికారులు ఒత్తిడి చేయడం మూలాన ఏజెన్సీలో పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుకలా ఉందన్నారు.అంగన్‌వాడీకేంద్రాలకు గుడ్లు సప్లై చేసినట్టుగా మధ్యాహ్న భోజన కార్మికులకు సప్లై చేయాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో వెంకటమ్మ, రాధ, వీరస్వామి, మల్లేశ్వరి పాల్గొన్నారు.

జంగాల, కొత్త కాలనీల్లో సమస్యల పరిశీలన

- వసతుల కల్పనకు చర్యలు
- ప్రజా ఆందోళనతో కదిలిన అధికారులు

నవతెలంగాణ-మిర్యాలగూడ

మండలంలోని అవంతిపురం జంగాల, కొత్త కాలనీల సమస్యలను మండల అధికారులు గురువారం పరిశీలించారు. ఈనెల9న సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆ కాలనీ ప్రజల సమస్యలను పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అవంతిపురం నుండి మిర్యాలగూడ ఆర్డీవో కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించారు. స్పందించిన అధికారులు ఎంపీడీవో గార్లపాటి జ్యోతిలక్ష్మి ఆధ్వర్యంలో మండలాధికారుల బృందం ఆయా కాలనీలలో తిరిగి కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి వీధి తిరుగుతూ మౌలిక వసతులపై ఆరా తీశారు. మంచినీరు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రోడ్లు సరిగా లేక అవస్థలు పడుతున్నట్లు కాలనీ ప్రజలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. శాశ్వత ఇండ్లు లేక ప్లాస్టిక్ కవర్ల గుడారాల్లో జీవిస్తున్నామని విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో చీకట్లోనే రాత్రి వేళలో గడుపుతున్నామని,



ఇటీవల పాము కాటు గురై ఇద్దరు చనిపోయారని అధికారులకు వివరించారు. ఎంతోమంది పేదలకు పెన్షన్లు అందడం లేదని చెప్పారు. కాలనీ ప్రజలు వివరించిన సమస్యలతో పాటు, ఆయా కాలనీలో మౌలిక వసతులు కల్పన కోసం చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో జ్యోతిలక్ష్మి హామీ ఇచ్చారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వీరారెడ్డి, ఆయా శాఖల అధికారులు, కాలనీ ప్రజలు ఉన్నారు.

ఇండియన్ వెటరన్స్ ఆర్గనైజేషన్ జిల్లా కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ-కోదాడరూరల్

మాజీ సైనిక అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐవీఓ జిల్లా కార్యాలయాన్ని కోదాడలోని ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ వెనుక మాజీ సైనిక అధికారి ఉజ్జని రవీందర్ గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిటైర్డ్ సైనిక అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి నడపబడుతున్న ఈ ఆర్గనైజేషన్ ద్వారా రిటైర్డ్ సైనికుల బెనిఫిట్స్ కోసం ముఖ్యంగా యువతను డిఫెన్స్, ఆర్మీలో చేర్పించేందుకు కావాల్సిన సమాచారం అందించేందుకు,వారికి అన్ని రకాల సహాయ సహకారాలు అందించేందుకు ఈ ఆర్గనైజేషన్ ద్వారా అందిస్తామని తెలిపారు.జిల్లా ప్రెసిడెంట్ గుండా మధు మాట్లాడుతూ దేశసేవలో భాగంగానే తాము ఈ సంస్థను స్థాపించామని ఆర్మీ డిఫెన్స్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్న యువకులకు అన్ని రకాల శిక్షణలు కూడా ఇస్తామన్నారు.ఆసక్తి ఉన్నవారు



7893813768 సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మైకెల్‌రాబర్ట్,మహిళా వింగ్ ప్రెసిడెంట్ బ్లెండినారాబర్ట్ , స్టేట్ కోఆర్డినేటర్ ప్రభాకర్‌రెడ్డి, నల్లగొండ జిల్లా ప్రెసిడెంట్ సమీర్, వైస్‌ప్రెసిడెంట్ రామారావు, కీతా రామకృష్ణ, ఉపేందర్‌రావు, వెంకన్న దుర్గయ్య పాల్గొన్నారు.

నంబర్ ప్లేట్ లేని వాహనాలు సీజ్ చేస్తాం

- డీసీపీ కె.నారాయణరెడ్డి

నవతెలంగాణ - చౌటుప్పల్‌రూరల్

నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని యాదాద్రి భువనగిరి డీసీపీకె. నారాయణరెడ్డి తెలిపారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుండా నడుపుతున్న వాహనాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిరోజు వాహనాల తనిఖీ జరుగుతుందన్నారు. రవాణా శాఖ వారి నిబంధనలు తప్పకుండా పాటించాలని సూచించారు. చౌటుప్పని పట్టణ కేంద్రంలో సుమారు 40 బైక్ లకు పైగా సీజ్ చేశారు. ఈ తనిఖీల్లో చౌటుప్పల్ ఏసిపి నూకల ఉదయ్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్



మల్లికార్జున్ రెడ్డి, ఎస్ఐ దైదా అనిల్ లతో పాటు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌కు అండగా నిలబండి

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ -రామన్నపేట

అనేక సంక్షేమ పథకాలను రూపొందించి తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాన్ని అందేలా పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కు , బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు అండగా నిలవాలని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. పట్టణ అధ్యక్షుడు పోతురాజు సాయికుమార్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని బుడగ జంగాల కాలనీలో పలువురు గురువారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వాన్ని దేశ ప్రజలు కోరుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మందడి ఉదయ రెడ్డి, ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి, పిఎసిఎస్ చైర్మన్ నంద్యాల భిక్షం రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, వివిధ గ్రామాల సర్పంచులు అప్పం లక్ష్మీనర్సు, గుత్తా నరసింహారెడ్డి, ఉప్పు ప్రకాష్, ఎంపీటీసీలు దోమల సతీష్, గోరిగే నరసింహ, ఎండి అమీర్, నాయకులు పున్న



జగన్మోహన్, నీల దయాకర్, బద్దుల రమేష్, కూనూరు ముత్తయ్య, బత్తుల వెంకన్న, జాడ సంతోష్, కాటేపల్లి యాదయ్య, పున్న వెంకటేశం, ముక్కాముల సత్తయ్య, పొడిచేడు కిషన్, బాలగోని శివ, బడుగు రఘు, ఎండి నాజర్, ఎండి ఇనాయతుల్లా బెగ్, బొడ్డు అల్లయ, ఆముద లక్ష్మణ్, సల్ల సత్య ప్రకాష్, అవుల నరేందర్, బండ శ్రీనివాస్ రెడ్డి, గర్దాస్ విక్రమ్, ఆవుల శ్రీధర్, చెరుకు ఉపేందర్ కల్లూరి నరేష్ బుర్ర శ్రీశైలం కళ్లెం స్వామి, బొడ్డు శ్రీకాంత్, కంబాలపల్లి శాంతి తదితరులు పాల్గొన్నారు.



సంక్రాంతి పండక్కి ఊరెళితే జాగ్రత్త తీసుకోండి

మిర్యాలగూడ : సంక్రాంతి పండుగకు ఊరు వెళ్తే జాగ్రత్తలు తీసుకోవాలని టూ టౌన్ సీఐ నిగిడాల సురేష్ కోరారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మీరు ఊరికి వెళ్లే సమయంలో వీలైనంత మేరకు ఇంట్లో విలువైన వస్తువులు, నగదు, బంగారు ఆభరణాలు పెట్టకండన్నారు. వాటిని బ్యాంకు లాకర్‌లో లేదా భద్రత ఉన్నచోట దాచుకోవడం ఉత్తమంమన్నారు. ఇంటి ముందు తలుపులకు సెంట్రల్ లాక్ వేసి బయట గొల్లెం పెట్టకండని, ఇంటి తలుపుల ముందు చెప్పులు ఉంచొద్దని బయట గేటుకు లోపల నుండి తాళం వేయాలని కోరారు. ఇంటి బీరువాలో ఎట్టి పరిస్థితుల్లో నగదు, బంగారు ఆభరణాలు దాచొద్దన్నారు. మీరు ఊరికి వెళ్లేటప్పుడు మీకు నమ్మకమైన వారికి, స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలన్నారు. బయటకు వెళ్లేటప్పుడు వాకిట్లో ముగ్గు వేసేటప్పుడు మెడలోని బంగారు ఆభరణాలు వేసుకోవొద్దన్నారు. మీ ఇంట్లో, మీ కాలనీలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవలన్నారు. మీ ఏరియా నందు కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతున్నట్లు కనిపిస్తే డయల్ 100 కాల్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు.

శ్రీ కృష్ణవేణి హై స్కూల్లో సంక్రాంతి సంబరాలు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మండల పరిధిలోనిఎల్లారెడ్డిగూడెంలో గురువారం శ్రీ కృష్ణవేణి హై స్కూల్‌లో సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హరిదాసులు, గంగిరెద్దులు, ఎరుకల నాంచారి, రైతు వేషధారణలు విద్యార్థులు తెలుగుదనం ఉట్టిపడేలా అలంకరించుకొని ఆకట్టుకున్నారు. సంక్రాంతి సందర్భంగా పాఠశాలలో ముగ్గుల, పతంగుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మట్ట చెన్నయ్యగౌడ్ మాట్లాడుతూ విద్యార్థులకు మన సంస్కృతి, సాంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలను పాఠశాలలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మెన్ మట్ట సబిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పశు మిత్రలకు కనీస వేతనం రూ.26వేల ఇవ్వాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-నల్లగొండ

తెలంగాణ ప్రభుత్వ పశు వైద్యశాఖలో గ్రామీణ ప్రాంతాలలో పశువులకు అనేక రకాల వైద్య సేవలు అందిస్తున్న పశు మిత్రలందరికీ రూ.26 వేల కనీస వేతనం అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పశు మిత్రల నల్లగొండ జిల్లా విస్తృతస్థాయి సమావేశం గురువారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో సీహెచ్. దుర్గ భవాని అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా లక్ష్మీనారాయణ హాజరైన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో పశువుల, కోళ్లకు, కుక్కల తదితర జంతువులకు కృత్రిమ గర్భధారణ, వ్యాక్సిన్, టీకాలు వేయడం, శాస్త్ర చికిత్సలు, గాలి కుంట వ్యాధి, నీలి నలిక వ్యాధి, పోచమ్మ వ్యాధి దొబ్బ వ్యాధి తదితర జబ్బులకు మందులు వేస్తూ రైతులకు చేదోడు వాదుడుగా ఉంటున్న పసుమిత్రలకు ఎలాంటి వేతనం లేకపోవడం అన్యాయమన్నారు. పశు వైద్యశాల అందుబాటులో లేని



ప్రాంతాలలో ఎనిమిది ఏండ్ల క్రితం ట్రైనింగ్ ఇచ్చి వీరిని నియమించారు. పశుమిత్రలలో మెజారిటీగా అణగారిన వర్గాల మహిళలేనని వీరికి వేతనాలు లేకుండా ప్రభుత్వం వెట్టిచాకిరి చేయిస్తుందని విమర్శించారు. వీరందరూ పశువులకు అనారోగ్యానికి గురైనప్పుడు రాత్రనకా పగలనకా కష్టపడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం వీరికి కనీస వేతనం రూ. 26 వేలు, గుర్తింపు కార్డు, యూనిఫాం, ప్రమాద బీమా, పీఎఫ్, ఈఎస్ఐ, టీఏడీఏలు ఇవ్వాలని కోరారు. సమావేశానంతరం జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. నూతన జిల్లా కమిటీ అధ్యక్షులుగా పీ.మనిషా, ప్రధాన కార్యదర్శిగా అండెం సునీత, కోశాధికారిగా ఎస్‌కే. హస్మ ఉపాధ్యక్షులుగా ఎం. మంజుల, జే.రాధిక, సహాయ కార్యదర్శిలుగా ఎండీ.మెహరాజ్, సీహెచ్ దుర్గ భవాని, కమిటీ సభ్యులుగా ఇరిగి శైలజ, ఎస్.మాధవి, భాగ్యవతి, బీ.జానకమ్మ ఎం. సుజాత, ఎన్.సంధ్య, ఎస్.అనూష, వై.సరిత, ఎస్.రామానుజ, కే.లక్ష్మీదేవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

కొండ అనురాధను పరామర్శించిన సీపీఐ(ఎం)నాయకులు

నవతెలంగాణ-నల్లగొండ

రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలై నెల రోజులుగా హాస్పిటల్‌లో చికిత్స పొంది డిశ్చార్జ్ అయి ఇంటికి వచ్చిన సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యురాలు కొండ అనురాధను గురువారం తన నివాసంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య, పట్టణ కమిటీ సభ్యులు దండెంపల్లి సరోజ పరామర్శించి ఆరోగ్య విషయాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు మారగోని నగేష్ , కొండ వెంకన్న, మారగోని



యాదయ్య, సుచరిత తదితరులున్నారు.

యువత స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

యువత స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని అదరపు కలెక్టర్ ఖుష్బు గుప్తా అన్నారు. గురువారం యువజన దినోత్సవ కార్యక్రమాన్ని జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జాతీయ యువజన అవార్డు గ్రహీత జీ. రాజేందర్, యువజన సంఘం అధ్యక్షులు సురేష్‌రెడ్డి, జిల్లా యువజన క్రీడల అధికారి ఎండి. మార్చుల్ అహ్మద్, ఆర్. కిరణ్ కుమార్, సూపరిండెంట్ మాజీద్, కోచ్‌లు నారాయణ, రామకృష్ణ, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



షటిల్, బ్యాడ్మింటన్ పోటీల ప్రారంభం...

యువజన దినోత్సవంలో భాగంగా గురువారం అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్తా పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో జిల్లా స్థాయి సెటిల్ బ్యాడ్మింటన్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు ధారుఢ్యానికి, మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని తెలిపారు.

అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



నల్లగొండ పట్టణంలో రోడ్డు విస్తరణ పనులలో భాగంగా స్థానిక డీఈఓ కార్యాలయం ఎదురుగా ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ముక్కలుగా తొలగించిన కాంట్రాక్టర్ సంజాయిషీ చెప్పాలని, వీలైనంత త్వరగా తొలగించిన స్థలంలోనే అంబేద్కర్ విగ్రహాన్ని పునర్ ప్రతిష్టించాలని కోరుతూ బీఎస్పీ ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కమిషనర్ కేవీ.రమణచారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి నకిరేకంటి కార్తీక్‌గౌడ్ మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహాన్ని ముక్కలు, ముక్కలుగా తొలగించే విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. తొలగించిన విధానంపై వారం రోజులలోగా వివరణ ఇవ్వాలని, కాంట్రాక్టర్ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఎస్పీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ ప్రజల గొంతుక

- జెడ్పీ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



నవతెలంగాణ దినపత్రిక ప్రజల గొంతుకని జడ్పీ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం నవతెలంగాణ దినపత్రిక క్యాలెండర్‌ను ఆయన ఎంపీపీ సూదిరెడ్డి నరెందర్‌రెడ్డి, నవతెలంగాణ మేనేజర్ పుప్పల మట్టయ్య, డెస్క్ ఇన్‌చార్జి వర్ధమ్మతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అక్కనపల్లి సర్పంచ్ మాదాసు చంద్రశేఖర్, డివిజన్ ఇన్‌చార్జ్ పంచ లింగం, మహ్మద్ సాదత్ అలి, మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ కొండూరు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



డిండి : నవ తెలంగాణ 2023 క్యాలెండర్‌ను డిండి మండల కేంద్రంలోని గంగమ్మ దేవాలయంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం అధ్యక్షులు బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గిరమోని శ్రీనివాసులు, డిండి ఉపసర్పంచ్ నూకం వెంకటేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజల సమస్యలను వెలికితీసి ప్రభుత్వానికి తెలియజేసేందుకు నవ తెలంగాణ పత్రిక ముందుంటుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయడానికి పత్రికలు ఎంతో దోహద పడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పోలం శ్రీనివాసులు, పోలం ఈశ్వరయ్య కటికన్నా కరుణాకర్, గిరమోని శ్రీనివాసులు, పుట్టా తిరుపతయ్య, బల్ముల ప్రేమ్ కుమార్, రాములురులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ బియ్యాన్ని కొనసాగించాలి

- వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు చెరుకు పెద్దులు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ బియ్యాన్ని కొనసాగించాలని



నార్కట్‌పల్లి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చెరుకు పెద్దులు డిమాండ్ చేశారు. గురువారం వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కేజీ బియ్యం తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, ఆన్ లైన్ వెబ్ సైట్‌లో ఆహార భద్రత కార్డులు లేనివారు అప్లై చేసుకోవడానికి నిరంతరం సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కొంతమంది నిరుపేదలు, వ్యవసాయ కూలీలు ఆహార భద్రత కార్డు లేక రేషన్ బియ్యానికి దూరమై కూలి చేసుకునే పేదలకు తిండి దొరికే పరిస్థితి లేదన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి దండు నాగరాజు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు చింతపల్లి బయన్న, కేవీపీఎస్ మండల కార్యదర్శి దండు రవి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యులు దండు శ్రీను, నన్నేసాబ్ తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండరూరల్ : కేంద్ర ప్రభుత్వం తగ్గించిన సబ్సిడీ బియ్యాన్ని యధావిధిగా కొనసాగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల నల్లగొండ జిల్లా కన్వీనర్ దండెంపల్లి సరోజ డిమాండ్ చేశారు. గురువారం వ్యకాస రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నల్లగొండ డిప్యూటీ



నల్లగొండరూరల్

తహసిల్దార్ బండ కవితకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ పట్టణ అధ్యక్షలు రుద్రాక్ష యాదయ్య, మండల అధ్యక్షలు గోలి నర్సింహ, చిలకరాజు బిక్షం, మైళ్ళ యాదయ్య, రామలింగం, అన్నబిమోజు పద్మ, కట్టా అంజయ్య, తెలకపల్లి శ్రీను, పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిషన్ భగీరథ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి కోరారు. మండలంలోని అవంతిపురం వద్ద ట్రీట్మెంట్ ప్లాంట్ వద్ద కార్మికులు చేపట్టిన సమ్మె గురువారం ఆరో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. డిమాండ్లను నెరవేర్చాలని, తక్షణమే నాలుగు నెలల కనీస వేతనం చెల్లించాలని, మిషన్ భగీరథ ఉన్నత అధికారులతో వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించని రేషన్ డీలర్లపై చర్యలు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

రేషన్ డీలర్లు సమయపాలన పాటించి ప్రజలకు నిత్యవసర సరుకులను అందజేయాలని డీఎస్‌ఓ వెంకటేశ్వర్లు సూచించారు. గురువారం నల్లగొండ పట్టణంలోని రేషన్ షాప్ నెంబర్ 35, 39, 42 షాపులను డీఎం నాగేశ్వరరావు, ఎఫ్సీఐ జిల్లా మేనేజర్ వరుణ్‌లతో కలిసి తనిఖీ చేశారు. సరుకుల పంపిణీ విధానంతోపాటు, రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఎస్‌ఓ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని రేషన్ షాపుల ద్వారా పీడీఎఫ్ బియ్యం పంపిణీ జరుగుతుందని, ఒక్కొక్క యూనిట్‌కు 5 కేజీల చొప్పున, అంత్యదయ కార్డుదారులకు 35 కేజీలు, అన్నపూర్ణ కార్డు దారులకు 10 కేజీల చొప్పున రేషన్ బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.



గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-చిట్యాల

విజ్ఞాన సముపార్జనకు ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని చిట్యాల ఎంపీపీ కొలను సునీత వెంకటేశంగౌడ్ అన్నారు. గురువారం స్థానిక మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో లైబ్రేరియన్ అనిల్‌కుమార్ మండలంలోని ప్రజా ప్రతినిధులకు చిట్యాలశాఖ గ్రంథాలయంలో సభ్యత్వాన్ని నమోదు చేయించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మర్ల అలివేలు రాంరెడ్డి, ఎంపీడీవో లాజర్, డిప్యూటీ తహశీల్దార్ నాయక్ పాల్గొన్నారు.



ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

సంక్రాంతి పండుగ సందర్భంగా ఈనెల 14న ఐద్వా, డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు, మెహంధీ పోటీలు నిర్వహించనున్నట్టు ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ తెలిపారు. చిట్యాలలో గురువారం ముగ్గుల పోటీలకు సంబంధించిన కరపత్రాలను మహిళా సంఘం ప్రతినిధులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణ కేంద్రంలోని మూడు ప్రధాన సెంటర్‌లు ఐన సంతోష్ నగర్, ముత్యాలమ్మగూడెం, బొడ్రాయ్ బజార్లలో ముగ్గుల పోటీ, ఇందిరా నగర్ కాలనీలో మెహంధీ (మైదాకు)పోటీలు జరుపనున్నట్టు తెలిపారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ, కన్సులేషన్ బహుమతులు ఇవ్వనున్నందున మహిళలు, విద్యార్థినీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు కందుల అనిత, మేడి సుగుణమ్మ, దుర్గ, మేడి స్వరాజ్యం, లలిత, అండాలు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు లింగయ్య మృతి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు బోయపల్లి లింగయ్య కొంతకాలం నుంచి అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందారు. ఆయన మృతదేహంపై వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి ఎర్ర జెండా కప్పి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగయ్య మృతి పార్టీకి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు దండు రవి, శాఖ కార్యదర్శి దండు నాగరాజు, పీఎస్ఎం నాయకులు శంకర్, శంకరయ్య, అంతటి సత్యనారాయణ, ఐయితగొని నాగరాజు, రాములు, యాదమ్మ, యాదయ్య, హుస్సేన్, దండు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

108 అంబులెన్స్‌లో ప్రసవించిన మహిళ

నవతెలంగాణ-పెద్దవూర



పురిటి నొప్పులతో బాధపడుతున్న మహిళను 108 అంబులెన్స్‌లో దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యలోనే ప్రసవించిన సంఘటన కుంకుడుచెట్టు గ్రామంలో గురువారం జరిగింది. అంబులెన్స్ ఈఎంటీ రాకేష్ తెలిపిన వివరాల ప్రకారం..కుంకుడుచెట్టు గ్రామంలో నివాసం ఉండే రమావత్ సంధ్యకు గురువారం మధ్యాహ్నం పురిటి నొప్పులు వస్తుండడంతో 108కు సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న సిబ్బంది ఆమెను నాగార్జునసాగర్‌లోని కమలానెహ్రూ ఏరియా హాస్పిటల్‌కు తరలిస్తుండగా మార్గ మధ్యలో నొప్పులు ఎక్కువవ్వడంతో ఈఎంటీ రాకేష్ అంబులెన్స్ డ్రైవర్ శంకర్ సహకారంతో ప్రసవం చేశారు. సంధ్య మగబిడ్డకు జన్మనివ్వగా, తల్లీ బిడ్డలు క్షేమంగా ఉన్నారని, మెరుగైన వైద్యం కోసం నాగార్జున సాగర్ ఏరీయా హాస్పిటల్ కుతరలించినట్లు తెలిపారు.

పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

- క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



పెద్దవూర

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని చలకుర్తి ఎక్స్ రోడ్డు వద్ద డివైన్ మెర్సీ ఉన్నత పాఠశాలలో గురువారం సంక్రాంతి సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నోముల భగత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు పూల మాలలతో విద్యార్థులు కోలాటాలతో స్వాగతం పలికారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభించారు. తరువాత జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వామి వివేకానంద జయంతి రోజున క్రీడా ప్రాంగణం ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు క్రీడల్లో రాణించాలని కోరారు. క్రీడలతో మానసిక ఉల్లాసం దేహ దారుఢ్యం పెంపొందుతుందన్నారు. తెలంగాణ 5వ నెట్ బాల్ పోటీలలో ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు ఎమ్మెల్యే, ఎంఈఓ బాలు నాయక్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం విద్యార్థులు అలపించిన సంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ప్రిన్సిపాల్ హేర్మన్స్ రాజ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎంఈఓ బాలునాయక్, మండల నోడల్ అధికారి శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మెన్ గుంటుక వెంకటరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు భషీర్, రాష్ట్ర నాయకులు కరనే బ్రహ్మానందరెడ్డి, దేవసాని శ్రీనివాస్ రెడ్డి, ప్రసాద్, సర్పంచులు జటావత్ శంకర్, నరేష్, విజయ, బాలవద్ది రాజు, మునిరెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు హైమద్ అలీ, యూత్ నాయకులు మెండే సైదులు, శ్రీకర్, శివాజీ తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ

మిర్యాలగూడ : పట్టణంలోని చైతన్య నగర్‌లోని సెయింట్ జాన్స్ పాఠశాలలో గురువారం సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు హరివిల్లు, గోదాదేవి వేషాదరణతో అలరించారు. పాఠశాలలో సంక్రాంతి ముగ్గులతో సాంప్రదాయాన్ని ఒట్టి పడే విధంగా ముగ్గులు వేశారు. అనేక సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థుల్లో తెలంగాణ సాంస్కృతి ప్రతిబింబించే విధంగా కా ర్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ అలుగుబెల్లి శ్రీనివాస్‌రెడ్డి, అలుగుబెల్లి శిరీష మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలిగదీసేందుకు అన్ని మతాల పండుగలను ఘనంగా జరుపుతున్నామని తెలిపారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దుతు న్నామన్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు పాఠశాలలో సంక్రాంతి పండుగ వాతావరణం కనిపించే విధంగా సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులను ఉత్తేజపరిచారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ

మునుగోడు : మండల కేంద్రంలోని ఎస్-ఎస్ఆర్ హైస్కూల్లో సంక్రాంతి సంబరాలను ఆ పాఠశాల కరస్పాండెంట్ మాధగోని అనురాధ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు ముగ్గులతో పాటు వివిధ రకాల పోటీ కార్యక్రమాలను నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి బహుమతుల ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు క్రీడారంగంలో రన్నించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధగోని బిక్షం,



మునుగోడు

ఉపాధ్యాయులు వల్లి పద్మ, నరసింహ, లావణ్య, స్రవంతి, దుబ్బ అంబ్రిక, రమ్య కోటేశ్వర్ , ప్రశాంత్ కుమార్, లింగస్వామి, విద్యాసాగర్, వీ. లింగస్వామి తదితరులు ఉన్నారు.

నకిరేకల్ : నకిరేకల్ పట్టణంలోని సరస్వతి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో సంక్రాంతి సంబరాలను గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలను గంగిరెద్దు విన్యాసాలు, విద్యార్థులు వివిధ వేషధారణతో పలువురిని అలరించారు. అంతకుముందు



నకిరేకల్

స్వామి వివేకానంద జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మారుపాక నరసయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాదా సీదాగా సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-చిట్యాల



చిట్యాల మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీపీ కొలను సునీత వెంకటేష్ గౌడ్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సర్పంచులు ఎంపీటీసీలు అసంపూర్తిగా ఉన్న మిషన్ భగీరథ పనులను వెంటనే పూర్తి చేయాలని, ధరణిలోని భూ సమస్యలను పరిష్కారం చేయాలని, విద్యుత్‌లో వోల్టేజ్ సమస్యలను పరిష్కరించాలని, మంజూరైన రోడ్లను త్వరగా పూర్తి చేయాలని అధికారుల దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లాజర్, డిప్యూటీ తాసిల్దార్ నాయక్, వైస్ ఎంపీపీ మర్ల అలువేలు రాంరెడ్డి, గ్రామాల సర్పంచులు సామిడి మోహన్ రెడ్డి, మర్రి జలంధర్ రెడ్డి, దేశ బోయిన మల్లమ్మ పాపయ్య, రత్నం పుష్ప నరసింహ, ఎంపిటిసిలు గొలనుకొండ దశరథ, దేశభోయిన స్వరూప నరసింహ, దుబ్బ పద్మ, కో ఆప్షన్ మోసిన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మూలవత్ పూర్ణ చేతుల మీదుగా నంది ఐకాన్ అవార్డులు

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఈ నెల 8, 9 తేదిలలో కామారెడ్డి జిల్లా, హైదరాబాద్‌లలో జరిగిన శాస్త్రీయ నృత్య పోటీలలో మిర్యాలగూడకు చెందిన సిరిమువ్వ నాట్యాలయ చిన్నారులు ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించిన మూలవత్ పూర్ణ చేతుల మీదుగా నంది ఐకాన్ అవార్డులు అందుకున్నట్టు నాట్యాలయ మాస్టర్ రాము తెలిపారు. ఈ సందర్భంగా గురువారం చిన్నారుల నాట్యాలయ గురువు కలకొండ రాము మాట్లాడాతూ చిన్నారులు ఎంతో కష్టపడి నేర్చుకొని అవార్డులు గెలుచుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించిన యూలవత్ పూర్ణ చేతుల మీదుగా అవార్డులు అందుకోవడం పట్ల చిన్నారులు చాలా సంతోషం వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాట్యాలయ చిన్నారులు గాయత్రి కుసుమశ్రీ, లిఖిత, భవ్యశ్రీ, ఆయుషి, హైందవి, వర్షిత తదితరులు పాల్గొన్నారు.

సీఎంరిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-మేళ్ళచెర్వు



మేళ్లచెర్వు మండలంలోని రామాపురం గ్రామానికి చెందిన కొట్టె రవీంద్రమ్మ అనారోగ్యం బారిన పడి ఆస్పత్రిలో చికిత్స చేయించుకుంది. ఈసందర్భంగా ఎంపీపీ కొట్టె పద్మసైదేశ్వర్‌రావు సీఎంరిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యువత వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలి

- ఎంపీపీ ధరావత్ కుమారిబాబునాయక్

నవతెలంగాణ-చివ్వెంల

యువత స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్లాలని ఎంపీపీ ధరావత్ కుమారిబాబునాయక్ సూచించారు. గురువారం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా పాచ్యానాయక్‌తండాలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు ధరావత్ బాబునాయక్, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



జిమ్ ట్రైనర్ సైదాకు సన్మానం

నవతెలంగాణ-కోదాదరూరల్



పట్టణంలో ఉన్న సెలబ్రిటీ జిమ్‌లో జిమ్ ట్రైనర్‌గా ఉన్న షేక్‌సైదా బాడీ బిల్డింగ్ పోటీలలో విజేతగా నిలిచినందుకుగాను పట్టణ సీఐ శివశంకర్‌ను గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన షేక్ సైదా జాతీయ స్థాయిలో జరిగిన బాడీబిల్డింగ్ పోటీలలో 5వ స్థానంలో నిలిచి మెడల్‌ను అందుకున్నారు. ఈ జాతీయ,రాష్ట్రస్థాయి బాడీబిల్డింగ్ పోటీలకు ఇతర రాష్ట్రాల నుండి జిల్లాల నుండి ఎంతో మంది పోటీలలో పాల్గొనగా మన సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ వాసి అయిన షేక్ సైదాకు ఐదోస్థానం దక్కిందన్నారు. అంతేకాకుండా యూట్యూబర్ అయిన షేక్‌సైదాను పట్టణ సెలబ్రిటీ జిమ్‌లో పట్టణ సీఐ శివశంకర్ శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు. సైదాను ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

మండలాన్ని జిల్లాలో ప్రథమస్థానంలో ఉంచాలి

నవతెలంగాణ-అర్వపల్లి

మండలాన్ని అన్ని రకాల అభివృద్ధి పనులతో జిల్లాలోనే ప్రథమస్థానంలో ఉంచాలని, అందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని ఎంపీపీ మన్నెరేణుకా లక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ అన్నారు. అన్నారు. గురువారం మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో వారు మాట్లాడారు. మిషన్ భగీరథ పనులను పునర్నిర్మాణ పూర్తి చేయాలని, గ్రామాల్లో ప్రజలకు నీటికి ఇబ్బందులులేకుండా చూడాలన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ ఇతర శాఖల అధికారులతో మాట్లాడారు. గ్రామంలోమహిళా సంఘాల ద్వారా సభ్యులకు ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. వెంటనే వారి సమస్యను పరిష్కరించాలన్నారు. ఈనెల 18 నుండి ప్రారంభం కానున్న కంటివెలుగు రెండో విడత కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలన్నారు. ఎనిమిదో విడత అధికార కార్యక్రమంలో భాగంగా నర్సీలో తయారుచేసి వాటిలో విత్తనాలతో మొక్కలను పెంచి ప్రజలు అందించాలన్నారు. ఎక్కడ కూడా నర్సులపై అశ్రద్ద వహించొద్దన్నారు. ఈ కార్యక్రమంలోపీఏసీఎస్ చైర్మెన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, తహసీల్దార్ యాదగిరిరెడ్డి, ఎంపీడీఓ విజయ, వివిధ శాఖలకు చెందిన అధికారులు సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



దక్షిణ భారతదేశ స్థాయి సైన్స్‌ఫేర్‌కు ఉపాధ్యాయుడు షేక్‌జాఫర్ ఎంపిక

నవతెలంగాణ-సూర్యాపేట

ఈనెల 27 నుండి 31 వరకు కేరళలో జరిగే దక్షిణ భారతదేశస్థాయి ప్రదర్శనకు ఉపాధ్యాయుడు షేక్‌జాఫర్ ఎంపికయ్యారు. ఉన్నత పాఠశాలస్థాయిలో భౌతికశాస్త్ర బోధనకు ఉపయోగపడే వివిధ బోధనాభ్యాసన సామగ్రి తయారీ, విశ్లేషణకు సంబంధించి టీచర్స్ విభాగంలో 33 జిల్లాల నుండి రాష్ట్రస్థాయిలో జనవరి 9, 10, 11వ తేదీలలో నిర్మల్ జిల్లాలో సైన్స్‌ఫేర్ నిర్వహించారు. ఇక్కడ ఉత్తమప్రతిభ ప్రదర్శన కనబరిచిన వారిని కేరళలో జరగబోయే దక్షిణ భారత దేశస్థాయి ప్రదర్శనకు ఎంపిక చేశారు. ఈ క్రమంలో మునగాల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడుగా చేస్తున్న షేక్ జాఫర్ గతంలో పలుమార్లు శిక్షణా కార్యక్రమంలో రిసోర్స్‌పర్సన్‌గా పని చేశారు. 2021లో ఈ పాఠశాల ఇన్‌స్పైర్ ప్రాజెక్టు జాతీయస్థాయికి ఎంపికై ఆనాడు ప్రశంసలు అందుకుంది. కాగా నిర్మల్ జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి సైన్స్‌ఫేర్‌లో టీచర్స్ విభాగంలో సెకండరీ గ్రేడ్ ఫిజిక్స్ టీఎల్ఎంతో కేరళలో జరిగే దక్షిణ భారతదేశ స్థాయి సైన్స్‌ఫేర్‌కు జాఫర్ ఎంపికైన సందర్భంగా రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ, న్యాయ, శాస్త్రసాంకేతిక శాఖ మంత్రి ఇంద్ర కిరణ్‌రెడ్డి చేతుల మీదుగా ఆయన మెమెంటో అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఎంపిక పట్ల జిల్లాలోని ఉపాధ్యాయులు, మైనార్టీ ఎంప్లాయీస్ అసోసియేషన్స్, మిత్రులు జాఫర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



ఉపసర్పంచ్‌పై పెట్టిన అవిశ్వాసం వీగిపోవడం ఎమ్మెల్యేకు చెంపపెట్టు

నవతెలంగాణ-తుంగతుర్తి



తుంగతుర్తి మండలంలోని అన్నారం గ్రామ ఉపసర్పంచ్‌పై పెట్టిన అవిశ్వాసంవీగిపోవడం ఎమ్మెల్యేకు చెంపపెట్టు లాంటిదని కాంగ్రెస్ మండలఅధ్యక్షులు దొంగరి గోవర్ధన్ అన్నారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఈ మేరకు అన్నారం గ్రామంలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో 12 వార్డులకు గాను కాంగ్రెస్ ఎనిమిది వార్డులు, బీఆర్ఎస్ నాలుగు వార్డులు గెలుపొందాయన్నారు. ఉపసర్పంచ్‌గా కాంగ్రెస్‌కు చెందిన ఉప్పుల నిర్మల ఎన్నికైందన్నారు. ఈ మధ్యకాలంలో అన్నారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పెద్దమనిషి ఎమ్మెల్యే మెప్పు పొందడం కోసం ముగ్గురు దళిత వార్డుల సభ్యులకు దళితబంధు ఇస్తామని మభ్యపెట్టి బీఆర్ఎస్‌లోకి చేర్చుకున్నారన్నారు. ఇటీవల ఆర్డీవో దగ్గర అవిశ్వాసాన్ని ప్రకటించి గురువారం అవిశ్వాసం పెట్టడం జరిగిందని ఆ తీర్మానం వీగిపోయిందన్నారు. కోరం లేకపోవడం చేత ఉపసర్పంచ్ మీద పెట్టిన అవిశ్వాసం వీగిపోయిందన్నారు. అన్నారం సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నిక దగ్గర నుండి నిజాయతీగా గ్రామంలో ప్రజలందరి సమస్యల మీద స్పందిస్తూ వచ్చిన నిధులను సద్వినియోగం చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ మంచి పనులు చేయడం జరుగుతుందన్నారు. ఎవరో ఒకరి స్వార్థం కోసం ఎమ్మెల్యే మెప్పు పొందడం కోసం నిజాయతీ గల సర్పంచ్ మీద మొదటి నుంచి కక్షగట్టి దళితుడైన సర్పంచ్ మిట్టగడుపుల అనోక్ అనేకసార్లు అవమానపరుస్తూ తాను చెప్పినట్లు వినాలని చెప్పి శాసిస్తూ ఒత్తిడి తీసుకురావడం జరిగిందన్నారు. కానీ అన్నారం గ్రామస్తులు,కాంగ్రెస్ కార్యకర్తలు, వార్డు సభ్యులు చైతన్యంతో మెదులుకొని ఈరోజు బీఆర్ఎస్ పెట్టినవిశ్వాస తీర్మానాన్ని వాకౌట్ చేయడం ద్వారా వారు పెట్టిన అవిశ్వాసం వీగిపోయిందన్నారు. ఇకనైనా ఏ పార్టీ వారైనా సమైక్యంగా గ్రామ అభివృద్ధి కోసం గ్రామానికి వచ్చిన నిధులను సద్వినియోగం చేస్తూ పనిచేయాలన్నారు. ఈరోజు గతంలో ఫ్యాక్షన్‌ను ప్రోత్సహించడం కోసం ఒక వ్యక్తి స్వార్థం కోసం గ్రామంలో అలజడి రేపి సంతోషపడాలని చూస్తున్నందున ప్రజలు మంచి నిర్ణయం తీసుకున్నారన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

నవతెలంగాణ-సూర్యాపేట



యువత క్రీడల్లో రాణించాలని చెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గండూరి కృపాకర్ అన్నారు. గురువారం స్థానిక 45 వార్డులోని యువ క్రీడాకారులకు స్వామి వివేకానంద 160వ జయంతి సందర్భంగా క్రికెట్ కిట్టును తన సొంత ఖర్చుతో బహూకరించి మాట్లాడారు. స్వామి వివేకానంద సూచించిన మార్గంలో యువత నడవాలన్నారు. క్రీడలు మానసికోల్లాసానికి, స్నేహభావానికి, దేహదారుఢ్యానికి ఎంతో ఉపయోగ పడ్తాయన్నారు. చదువుతో పాటు క్రీడల్లో రాణించి మంచిపేరు తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు డింగి కర్ణాకర్, సాలయ్య, వెంకటేష్,యువ క్రీడాకారులు ఐతరాజు నవీన్, గణేష్,నాగార్జున, నవీన్, వీరు, అనిల్, శ్రీనాథ్, రాజశేఖర్, సైదులు, జగన్, లక్ష్మణ్, అశోక్, సునీల్, ఉపేందర్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధంపై అవగాహనా ర్యాలీ

నవతెలంగాణ-గరిడేపల్లి

ప్లాస్టిక్ నిషేధంపై మండల పరిధిలోని గడ్డిపల్లి కేవికేకు గ్రామీణ కృషి అనుభవం కోసం విచ్చేసిన లయోలా కాలేజీ విద్యార్థినులు గ్రామంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థిని,విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్కూల్ నుండి గ్రామంలోని సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్ సంచులు మన పర్యావరణానికి ముప్పుగా ఉన్నందున వాడవద్దన్నారు. వాటిల్లో పునరుత్పాదక పెట్రోల్ కెమికల్స్ ఉండడం వలన ప్లాస్టిక్ సంచులు ఎక్కువకాలం ఉండి మన ప్రకృతిని దెబ్బతీస్తాయన్నారు. ప్లాస్టిక్ సంచులు ఉపయోగించడం వలన జరిగే సమస్యలు ముఖ్యంగా కాలువలు మూసుకుపోవడం, భూగర్భజలాల కాలుష్యం మొదలైన వాటితో పాటు విచక్షణారహితంగా ఉపయోగించే రసాయనాల వల్ల పర్యావరణ సమస్యలు కలుగుతాయన్నారు. ప్లాస్టిక్ కవర్లు మూగజీవాల ప్రాణాలకు ప్రమాదకరంగా మారుతున్నాయన్నారు. ఈ ప్లాస్టిక్ వల్ల పశువులు అకస్మాత్తుగా మరణం బారిన ఎక్కువగా పడుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేవీకే ఇన్‌చార్జి ఎస్.సుగంధిగృహవిజ్ఞాన శాస్త్రవేత్త, లయోలా కాలేజ్ విద్యార్థినిలు కె.శృతి, వి.శ్రియ, పి.మౌనిక, వి.రమాదేవి, వి.తేజశ్రీ, వి.శ్రావణి, వి.ధనలక్ష్మి, కె.హర్షిణి పాల్గొన్నారు.



మాపై వార్త రాస్తే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం

- వైద్య సిబ్బందితో అసభ్యంగా ప్రవర్తించారని, విధులకు ఆటంకం కలిగించారని నీపై కేసు పెడ్తామని బెదిరింపులు
- సమయపాలన పాటించని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సిబ్బంది
- ఇబ్బందులు పడుతున్న రోగులు
- జిల్లా వైద్యాధికారుల అన్నదండలతోనే ఇలా చేస్తున్నారని ఆరోపణలు?

నవతెలంగాణ-చివ్వెంల

రోగులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి నాణ్యమైన వైద్యం అందించాల్సిన వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రతి రోజూ ఆస్పత్రికి వచ్చి రోగులను చూడాల్సిన వారు చుట్టపు చూపుగా వచ్చి పోతున్నారు. ఇందేటని ప్రశ్నిస్తే తమకు జిల్లా వైద్యాధికారుల నుంచి సత్సంబంధాలు ఉన్నాయని , వారికి ఇవ్వాల్సిన ముడుపులు



అందిస్తున్నామని, తమను ఎవరూ ఏమీ చేయలేరని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది సమాధానం చెబుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. సాక్షాత్తు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సమయపాలన పాటించకపోవడంతో సర్వత్రా విమర్శలు వెలువెత్తుతున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రాథమికఆరోగ్య కేంద్రం సిబ్బంది ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు విధులు నిర్వహించాల్సి ఉంది. కానీ మండలకేంద్రంలోని ప్రాథమికఆరోగ్యకేంద్రంలో మాత్రం సిబ్బంది, వైద్యాధికారి తన ఇష్టమొచ్చిన సమయంలో హాస్పిటల్‌కు వచ్చి ఒకట్రెండు ఓపీలు చూసి తన సొంత పనుల పైన తిరిగి వెళ్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. వివిధ అనారోగ్య కారణాలతో ప్రభుత్వహాస్పిటల్‌కు వచ్చిన రోగులకు డాక్టర్ అందుబాటులో లేకపోవడంతో స్థానిక సిబ్బంది డాక్టర్ చూడకుండానే మందులు ఇచ్చేసి పంపుతున్నారని పలువురు హాస్పిటల్‌కు వచ్చిన రోగులు ఆరోపిస్తున్నారు.



గ్రామీణ ప్రాంతాలకు చెందిన రోగులకు వైద్యం అందించాలనే లక్ష్యంతో మండలం కేంద్రంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. నిత్యం ఈ ఆస్పత్రికి సుమారు 50నుంచి 70మంది రోగులు ఓపీకి వస్తూ ఉంటారు. వైద్యులు, సిబ్బంది ఆస్పత్రిలో రోగులకు అందుబాటులో ఉండడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ ఆస్పత్రికి గతంతో రోజుకు 80 నుండి 100 మంది రోగులు ఓపీకి వచ్చేవారు. వైద్యుడు నిత్యం గైర్హాజరు కావడంతో ఆస్పత్రికి వచ్చే రోగుల సంఖ్య గణనీయంగాతగ్గిందని పలువురు ఆరోపిస్తున్నారు. వైద్యాధికారి విధులకు రాని రోజు ఆస్పత్రిలో స్టాఫ్ నర్సు, ఫార్మాసిస్టులు మాత్రమే రోగులకు నామమాత్రపు వైద్య సేవలందిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం నవతెలంగాణ విలేకరి ఆస్పత్రిని సందర్శించారు. ఆ సమయంలో ఆస్పత్రిలో ఎవరూ లేకపోవడం మున్యానాయక్‌తండా నుంచి మహిళ డాక్టర్ కోసం ఎదురు చూస్తూ ఉంది. రోగం వస్తే చూపించుకుందామని ఆస్పత్రికి వస్తే ఎవరూ ఉండడం లేదని పలువురు రోగులు నిరాశతో వెనుదిరిగి పోవడం కన్పించింది. హాస్పిటల్‌కు సంబంధించిన ఓ సిబ్బందితో వివరణ అడగగా హాస్పిటల్ పైన వార్త రాస్తే 'నీపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని.. సిబ్బంది విధులకు ఆటంకం కలిగించావని..వారితో అసభ్యంగా ప్రవర్తించాలని నీపై కేసు పెడతామని బెదిరించడంతో పాటు నీవు ఏ వార్త రాసిన మాకు అధికార పార్టీ రాజకీయ నాయకుల అండదండలు ఉన్నాయని' జిల్లా వైద్యాధికారి కూడా మమ్మల్ని ఏమీ చేయలేడని చెప్పడం ఆశ్చర్యానికి గురిచేసింది. మండలకేంద్రంలోని వైద్య సిబ్బందే సమయానికి విధులకు రాకపోతే మారుమూల గ్రామాల్లో విధులు నిర్వహించే డాక్టర్లు ఏ సమయానికి విధులకు వెళ్తారో అర్థం కాని పరిస్థితి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది సమయపాలన పాటించి రోగులకు అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకుంటారా లేక వారికే వత్తాసు పలుకుతారో చూద్దాం.

గ్రామాల్లో అందుబాటులో ఉండని ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు?

మండలవ్యాప్తంగా ఫస్ట్ ఏఎన్ఎంలు ఏడుగురు, రెండో ఏఎన్ఎంలు ఆరుగురు, ఆశా కార్యకర్తలు 44 మంది విధులు నిర్వహిస్తున్నారు. కానీ వారు ఆయా గ్రామాల్లో విధులు పట్ల నిర్లక్ష్యంగా ఉంటూ గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా గర్భిణుల పట్ల ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు ప్రత్యేక శ్రద్ధ పెట్టకపోవడం కాక వారి పట్ల నిర్లక్ష్యంగా ఉంటున్నాని, గర్భిణుల నమోదు సరైన సమయంలో చేయకపోవడం వల్ల ప్రభుత్వం నుంచి రావాల్సిన డబ్బులు వారికి రావడం లేదని ఆరోపిస్తున్నారు.

విధుల పట్ల నిర్లక్ష్యంవహిస్తే చర్యలు తీసుకుంటాం
డీఎంహెచ్ఓ-కోటాచలం

మండలకేంద్రంలోని వైద్యాధికారితో పాటు సిబ్బంది సమయపాలన పాటించాలి. సమయపాలన పాటించకపోవడం పట్ల పూర్తి విచారణ జరిపించి చర్యలు తీసుకుంటాం.



ఉపసర్పంచ్ పై వీగిపోయిన అవిశ్వాస తీర్మానం

నవతెలంగాణ-తుంగతుర్తి

మండలపరిధిలోని అన్నారం గ్రామ ఉపసర్పంచ్ ఉప్పుల నిర్మలపై ఏడుగురు వార్డుసభ్యులు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం విరిగిపోయిందని ఆర్డీఓ రాజేంద్రప్రసాద్ అన్నారు. గురువారం మండల పరిధిలోని అన్నారం గ్రామపంచాయతీలో వార్డు సభ్యులు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ అన్నారం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ ఉప్పుల నిర్మలపై బీఆర్ఎస్‌కు చెందిన ఏడుగురు వార్డు సభ్యులు అవిశ్వాస తీర్మానం గత నెల 15వ తేదీన అవిశ్వాస తీర్మానప్రతిని అందజేశారన్నారు. దీనికి సంబంధించిన అవిశ్వాస తీర్మానం గురించి సభ్యులకు నోటీసు జారీ చేసి ప్రత్యేక సమావేశం ఈరోజు ఉదయం 11 గంటలకు గ్రామపంచాయతీ కార్యాలయంలో అవిశ్వాస తీర్మాన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టగా సరియైన కోరం లేనందున అవిశ్వాస తీర్మానం రద్దైందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపీడీఓ భీమ్‌సింగ్‌నాయక్ గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా ఎస్సై డానియల్‌కుమార్ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఉద్యమకారులను స్వాతంత్ర్యసమరయోధులుగా గుర్తించాలి

- ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బొమ్మిడి లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-సూర్యాపేట



1969 తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులను స్వాతంత్ర్యసమరయోధులుగా గుర్తించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బొమ్మిడి లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం స్థానిక సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 1969 తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సంఘం జిల్లా కార్యవర్గ సమావేశాన్ని ఈనెల 16న స్థానిక కిరాణామర్చంట్ అసోసియేషన్ బిల్డింగ్‌లో నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. సమావేశానికి రాష్ట్ర నాయకులు, కార్యవర్గ సభ్యులతో పాటు, వివిధ నియోజకవర్గంలోని ఉద్యమకారులు సకాలంలో విచ్చేసి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు నీలకంఠ చలమంద, ప్రధాన కార్యదర్శి సీహెచ్. విశ్వేశ్వర్‌రావు, కోశాధికారి నరేంద్రునివిద్యాసాగర్‌రావు, గౌరవ సలహాదారులు హమీద్‌ఖాన్, సంతోష్‌రెడ్డి, వెంకటయ్య, ఉన్నం సత్యనారాయణరావు, కిషన్‌నాయక్, దేవరశెట్టి నారాయణ, సాంబయ్య చిత్రం భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి

నవతెలంగాణ-మునగాల



మండలంలోని గణపవరం వాగు సమీపంలో అధ్వానంగా ఉన్న రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని రైతుసంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు చందాచంద్రయ్య, దేశిరెడ్డి స్టాలిన్‌రెడ్డి కోరారు. గురువారం వారు విలేకర్లతో మాట్లాడారు. వాగుపై రోడ్డు గుంతల మయంగా మారిందన్నారు. బ్రిడ్జిపై ఇనుపసువ్వలు తేలి ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. ఇనుపసువ్వలు వాహనాల టైర్లకు గుచ్చుకొని పంక్చర్లు అవుతున్నాయన్నారు. కొంతకాలంగా రహదారిపై నడవలేని పరిస్థితి దాపురించిందన్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ప్రయాణం మరింత కష్టంగా మారిందన్నారు. రోడ్డు సక్రమం గా లేని కారణంగా నిత్యం వందలాది మంది తిప్పలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై పలుమార్లు ఆర్అండ్‌బీ అధికారుల దృష్టికి తీసుకొచ్చినా పట్టించుకోవడం లేదన్నారు. వెంటనే రోడ్డుకు మరమ్మతులు జరిపించి ప్రయాణికుల ఇబ్బందులు తీర్చాలని డిమాండ్ చేశారు.



చేపల ప్యాకింగ్ మార్కెటింగ్ అంశాలను పరిశీలించిన కేవీకే శాస్త్రవేత్తలు

నవతెలంగాణ-చింతలపాలెం

చేపల ప్యాకింగ్ మార్కెటింగ్ అంశాలను గడ్డిపల్లి కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ బి.లవకుమార్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ చేపలను పట్టుబడి చేసిన తర్వాత వీలైనంత తక్కువ సమయంలో ఐస్ వేసి చేపలను తెర్మోకోల్ డబ్బాలలో ప్యాక్ చేసి, మార్కెటింగ్ చేసుకోవడం ద్వారా చేపల నాణ్యతను కాపాడుకోవచ్చన్నారు. గురువారం చింతలపాలెంలోని చింతిరాల వెంకటేశ్వర్లు నిర్వహిస్తున్న చేపలను ఐస్ ప్యాకింగ్ యూనిట్‌ను కేవీకే శాస్త్రవేత్తలు సీహెచ్.నరేష్, డి.ఆదర్శ్‌లతో కలిసి సందర్శించి పరిశీలించారన్నారు. ఐస్‌ప్యాకింగ్ చేయడం ద్వారా చేపలను 28 నుండి 36 గంటలవరకు తాజాగా ఉంచవచ్చన్నారు. రిజర్వాయర్‌లో నుండి పట్టుబడి చేసిన తర్వాత వెంటనే ఐస్ ప్యాకింగ్ యూనిట్‌కు చేరవేసి శుభ్రమైన ఐస్‌తో కలిపి బాక్స్‌లో నింపి, దూరప్రాంతాలకు సరఫరా చేయడం ద్వారా అధిక ధరను పొందొచ్చన్నారు. ఐస్‌తయారీ యూనిట్ ఏర్పాటు చేసుకుంటే చేపల పట్టుబడి చేసే వారికి వెంటనే మార్కెటింగ్ చేసుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద షెడ్యూల్డ్ కులాల వారికి ఐస్ తయారి యూనిట్ ఏర్పాటు కు సబ్సిడీ కింద ఏర్పాటు చేసుకొనేందుకు అవకాశం ఉందని జిల్లా మత్స్య అభివృద్ధి అధికారి ఆఫీస్‌ను సంప్రదించాలని సూచించారు. చేపల పెంపకంపై ఆసక్తి గల రైతులకు కేవీకేలో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పిస్తున్నామని, యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా నీటివనరుల లభ్యత పెరగడంతో చాలామంది చేపల పెంపకం చేపట్టారని, సరైన మార్కెటింగ్‌పై దృష్టి పెట్టడం ద్వారా అధికధరను పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఏలేటి బ్రహ్మానందం, బొంగరాల వెంకటేశ్వర్లు, మార్తమ్మ, అల్లూరి రామరాజు తదితరులు పాల్గొన్నారు.



దేశ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానంద

- ఎస్పీ రాజేంద్రప్రసాద్

నవతెలంగాణ-తుంగతుర్తి

దేశచరిత్రలోనే చిరస్మరణీయంగా నిలిచిన వ్యక్తి, ఆధ్యాత్మిక నాయకుడు, తత్వవేత్త రచయిత, దేశానికి మార్గదర్శి స్వామి వివేకానంద అని సూర్యాపేట ఎస్పీ రాజేంద్రప్రసాద్ అన్నారు. గురువారం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో రెడ్‌క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. భారతీయ విలువలను ప్రపంచానికి ప్రచారం చేసిన గొప్ప మేధావి స్వామివివేకానంద అన్నారు. రక్తదానం ప్రాణదానంతో సమానమన్నారు. రక్తదానంపై ప్రజలు అవగాహన పెంచుకొని స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. శిబిరంలో 82 మంది రక్తందానం చేశారన్నారు. నీతి, నిజాయతీ ధైర్యంతో ప్రతివ్యక్తి ముందడుగు వేయాలన్నారు. స్వామి వివేకానంద స్ఫూర్తితో సేవాభావం అలవర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాగభూషణం, సీఐలు నాగార్జునగౌడ్,రాకేష్, ఎస్సైలు డానియల్‌కుమార్, వెంకన్న వై.ప్రసాద్, సిబ్బంది గోపినాయక్, సైదులు, బాబర్, సుధాకర్, రవి తదితరులు పాల్గొన్నారు.

మాణిక్‌రావు ఠాక్రే కలిసిన కుంభం



నవతెలంగాణ -భువనగిరిరూరల్

కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్ రావు ఠాక్రేను ఆపార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గాంధీభవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కుంభ అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నూతన రాష్ట్ర ఇన్‌చార్జిగా ఎన్నికైన తర్వాత మొదటిసారిగా కలిశానని, జిల్లా పరిస్థితులను వివరించినట్లు తెలిపారు.

శ్రీనివాస్‌కు డాక్టరేట్



నవతెలంగాణ -ఆలేరుటౌన్

మండల కేంద్రానికి చెందిన తిరునగరి శ్రీనివాస్ ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు విభాగం నుండి సినారె కవిత్వంలో ప్రయోగాలు - ప్రతీకలు అన్న అంశంపై పరిశోధన చేసినందుకు ఆ విశ్వవిద్యాలయం గురువారం డాక్టరేట్ ను ప్రకటించింది. ఈ మేరకు ఉస్మానియా విశ్వవిద్యాలయం పరీక్షలు నియంత్రణ విభాగం పత్రికా ప్రకటనను విడుదల చేసింది. సాహిత్య రంగానికి చెందిన సంస్థల నుండి ఎన్నో అవార్డులను అయన అందుకున్నారు. తన పరిశోధనకు మార్గదర్శనం అందించిన తెలుగు శాఖా ధిపతికి, ఆచార్యులకు, పర్యవేక్షణ జరిపిన ప్రొఫెసర్ ఎస్.ఆర్ వెంకటేశంకు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.శ్రీనివాస్‌ను పలువురు ప్రముఖులు అభినందించారు.





రెండు ప్రయివేటు ట్రావెల్స్ బస్సులు ఢీ

- 12మందికి గాయాలు,ముగ్గురు పరిస్థితి విషమం

నవతెలంగాణ- చౌటుప్పల్ రూరల్

ఒకవైపు రోడ్డు భద్రత వారోత్సవాలు .. మరోవైపు డ్రైవర్లు భద్రత ప్రమాణాలు పాటించకపోవడంతో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు. వేరసి అమాయక ప్రయాణికుల కుటుంబాల్లో తప్పనిశోకం. ఓ ప్రయివేటు బస్సు డ్రైవర్ బస్సును అతివేగంగా నడుపుతూ ఆపి ఉన్న మరో ప్రయివేటు బస్సును వెనక నుండి ఢీ కొట్టిన ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం గుండ్లబావి వద్ద జాతీయ రహదారి-65పై గురువారం తెల్లవారుజామున జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ఇలా... హైదరాబాదు నుండి విజయవాడ వైపు వెళ్తున్న మైత్రి ట్రావెల్స్ బస్సు గుండ్లబావి స్టేజి వద్ద రోడ్డు పక్కన ఆపి ఉంచారు. విజయవాడ వైపు వెళ్తున్న మరో ప్రయివేటు ట్రావెల్స్ బస్సు వెనక నుండి బలంగా ఢీ కొట్టింది. డ్రైవర్ నిర్లక్ష్యపు డ్రైవింగ్, అతివేగం కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ ఘటనలో 12 మంది ప్రయాణికులు గాయపడ్డారు. ముగ్గురు పరిస్థితి విషమంగా ఉంది. సంఘటనా స్థలానికి చౌటుప్పల్ పోలీసులు చేరుకొని జాతీయ రహదారికి అడ్డుగా ఉన్న ట్రావెల్స్ బస్సులను క్రేన్ సహాయంతో తొలగించారు. గాయపడిన ప్రయాణికులను చౌటుప్పల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉన్న వారిని మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు. ప్రస్తుతం ఎవరికి ఎలాంటి ప్రాణహాని లేదని పోలీసులు చెప్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చౌటుప్పల్ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున్ రెడ్డి తెలిపారు.



వక్ఫ్‌బోర్డు భూములు సంరక్షించాలని నిరసన

నవతెలంగాణ -ఆలేరుటౌన్

వక్ఫ్ బోర్డు భూములు సంరక్షించాలని కోరుతూ మండల కేంద్రంలో గురువారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట వక్ఫ్ బోర్డు కమిటీ సభ్యులు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆవాజ్ కమిటీ జిల్లా అధ్యక్షుడు ఎంఎ ఇక్బాల్ మాట్లాడుతూ మండలంలోని కొలనుపాక లోని ,సర్వే నెంబర్ 1646, 1647 లోని 14 ఎకరాల భూమిని కొంతమంది ప్రయివేటు వ్యక్తులు కబ్జాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. గతంలో భూమి విషయంలో హైకోర్టు తీర్పు ఉన్నప్పటికీ ,తీర్పును అమలు చేయడంలో రెవెన్యూ ,పోలీస్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. ఈ విషయమై కలెక్టర్ స్పందించి భూమిని కాపాడాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయ అధికారి ఆర్ఐ కిస్టుకి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మస్జిద్ అధ్యక్షులు సయ్యద్ మజర్ ,అఖిలపక్ష కో కన్వీనర్ ఎండి.సలీం, మంగా నర్సింహులు ,జూకంటి పౌలు , మహమ్మద్ ఇబ్రహీం, అబ్దుల్ ,నయీమ్, మహమ్మద్ ,ఉస్మాన్, నయ్యద్, అక్బర్ ,మహమ్మద్ ,రసూల్, మహమ్మద్ ,హబీబ్, మహమ్మద్, సమీర్, గౌస్ పాషా, ఎండి అజ్మత్ ,ఎండి బద్రుద్దీన్ పాల్గొన్నారు.

నిత్య పోరాట యోధుడు యాదగిరి

నవతెలంగాణ -ఆలేరుటౌన్

నిత్య పోరాట యోధుడు, అలుపెరుగని కమ్యూనిస్టు మోరిగాడి యాదగిరి అని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ఎంఎ ఇక్బాల్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఏసి రెడ్డి భవనం ఆవరణలో ఆ పార్టీ నాయకులుమొరిగాడి యాదగిరి 22వ వర్ధంతిని నిర్వహించారు. యాదగిరిచిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాలులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలేరు ప్రాంతంలో పార్టీ నిర్మాణంలో మొరిగాడి యాదగిరి విశేష కృషి ఉందని పేర్కొన్నారు. ఆ పార్టీ మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ మాట్లాడుతూ మొరిగాడి యాదగిరి నేటి యువతకు ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మోరిగాడి రమేష్ , ఘనగాని మల్లేష్, జూకంటి పౌలు, మొరిగాడి విజయ్ , తాళ్లపల్లి గణేష్, మొరిగాడి మహేష్ ,మోరిగాడి అజయ్, చెన్న రాజేష్ ,ఎలుగల శివ , మురి గాడి అశోక్, మొరిగాడి అంజయ్య ,గొడుగు దాసు, మోరిగాడి లక్ష్మణ్,



కటకం సుదర్శన్, దూసరి బిక్షపతి, మోరిగాడి రాజు,ఘనగాని రాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల్లో సంక్రాంతి సంబురాలు

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణంలోని చందన స్కూల్‌లో గురువారం విద్యార్థులు సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పతంగులు, ముగ్గులపోటీలు, బోగి మంటలు ఘనంగా నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అవ్వారు రామేశ్వరి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వప్న, నర్మద, పద్మ రేణుక, నిర్మల, అర్చన, జగదీశ్వరి, సౌమ్య, గీత పాల్గొన్నారు.

గ్రీన్‌గ్రోవ్‌లో.. చౌటుప్పల్ పట్టణంలోని గ్రీన్‌గ్రోవ్ పాఠశాలలో గురువారం సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రంగురంగులతో ముగ్గులను అలంకరించారు. విద్యార్థులు హరిదాసుల వేషధారణతో అందరిని అలరించారు. బోగి మంటలు వేశారు. పాల కడవల్లో పాలను పొంగించారు. విద్యార్థులు గాలిపటాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బండి వీణఅనిల్‌కుమార్‌రెడ్డి, డీన్ ఎల్.సతీశ్‌రెడ్డి, డైరెక్టర్ లక్ష్మీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కృష్ణవేణిలో.. చౌటుప్పల్ పట్టణంలోని కృష్ణవేణి హైస్కూల్‌లో గురువారం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని విద్యార్థులకు ముగ్గులు, గాలిపటాల పోటీలు నిర్వహించారు. బోగి మంటలు వేశారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ గుత్తా గోపాల్‌రెడ్డి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గుత్తా కవిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శాంతినికేతన్‌లో ..సంబరాలు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని శాంతినికేతన్ పాఠశాలలో గురువారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. తెలుగు ప్రజల సంస్కృతీ సాంప్రదాయమైన సంక్రాంతి పండుగ వేడుకలలో భాగంగా భోగి పండుగ, గొబ్బెమ్మలు, భోగి మంటలు తో సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్రాంతి ప్రత్యేకగ..హరిదాసు వేషధారణ పలువురినిఆకట్టుకున్నాయి. .అనంతరం విద్యార్థినులు గాలిపటాలను ఎగరవేశారు. రంగురంగులతో వివిధ రూపాలతో ముగ్గులను వేశారు.¯ గెలుపొందిన వారికి పాఠశాల యజమాన్యం తిరుమల్ రెడ్డి, దామోదర్ రెడ్డి బహుమతులను ప్రధానం చేశారు. మాట్లాడుతూవిద్యార్థులు ఐకమత్యంగా తెలుగు ప్రజల సంప్రదాయానికి ప్రతీకైనా భోగి సంక్రాంతిని ఆనందంగా పండుగను జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం శ్యామల సుధా లలిత డి సుధా శారద సంధ్య రవళి సునీత.సంతోష అంకిత పాల్గొన్నారు.











ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

ఆలేరుటౌన్ : మండల కేంద్రంలో గురువారం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సంక్రాంతి కీడోత్సవాల సందర్భంగ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బాలుర ఉన్నత పాఠశాలలో పరుగు పందెం, ముగ్గుల పోటీలు ,అదేవిధంగా బాలికల ఉన్నత పాఠశాలలో బాలికలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా ఎస్ఎఫ్ఐ ప్రతి సంవత్సరం ముగ్గుల పోటీలు ఇతర క్రీడలు నిర్వహిస్తుందని తెలిపారు. ఆలేరు ప్రభుత్వ పాఠశాలలో ముగ్గులపోటీలో దాదాపుగా 50 మంది విద్యార్థినులు పాల్గొన్నారు. ు ఉపాధ్యాయురాలు నీరజ, శ్యాంసుందరి,స్వర్ణ లత పరుగు పందెం పరిశీలనకు హరినాథ్ రెడ్డి,మంద సోమరాజు,శేఖర్ పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో బొనగిరి గణేష్ మండల అధ్యక్షులు కందుల నాగరాజు ఉపాధ్యక్షులు కంతి విక్రం సభ్యులు ఆదె సుర్జిత్,ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఏజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

వలిగొండరూరల్ : మండల పరిధిలోని పహిల్వాన్ పురం గ్రామంలో ఏజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా ఏజెఆర్ ఫౌండేషన్ చైర్మెన్ ఎలిమినేటి జంగారెడ్డి లలితా దంపతులు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలకు బహుమతి అందజేశారు.మొదటి బహుమతి వట్టిపల్లి నవనీతకు 5016 రూపాయలు,రెండవ బహుమతి బండారి మనీషా కు 4016,మూడవ బహుమతి బోడ్డుపల్లి శ్రావణికి 3016,నాల్గవ బహుమతి శ్యామల జ్యోతికి 2016,ఐదవ బహుమతి దుబ్బ మౌనికకు 1016 రూపాయల ను అందజేశారు.అనంతరం ముగ్గుల పోటీలో పాల్గొన్న 69 మందికి ఏజెఆర్ ఫౌండేషన్ మేమొంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎలిమినేటి మనోజ్ రెడ్డి,మనిత్ రెడ్డి,ఉప సర్పంచి బండారి నరేష్,వార్డు మెంబర్లు వెంకట్ రెడ్డి, బండారి అనిత,శ్యామల జ్యోతి,మాజీ ఎంపీటీసీలు బద్దం బాగ్యమ్మ,వనగంటి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలో రాష్ట్రం అప్పుల కుప్ప

- టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఉపేందర్ రెడ్డి

నవతెలంగాణ-ఆలేరురూరల్



సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి అన్నారు.. గురువారం మండలంలోని కొల్లూరు గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ .తెలంగాణను ప్రకటించడం లో కాంగ్రెస్ పాత్ర కీలకమైందన్నారు. కాంగ్రెస్ హయాంలో ఆరోగ్య ఇందిరమ్మ ఇండ్లు, ఉపాధి హామీ,108,రూపాయికి కిలో బియ్యం వంటి పథకాలు తీసుకొచ్చిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు మధుసూదన్ ,గ్రామశాఖ అధ్యక్షుడు జనగాం శ్రీపాల్ రెడ్డి ,మహిళా అధ్యక్షురాలు దీప, మాజీ సర్పంచ్ శంకరయ్య, మాజీ పాల సెంటర్ చైర్మన్ దశరథ ,నాయకులు భాస్కర్ ,రంగయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ -ఆలేరురూరల్

ఆలేరు మండలం మందనపల్లి గ్రామంలో ఇటీవల కడకంచి ఐలమ్మ మరణించగా గురువారం యూత్ కాంగ్రెస్ నాయకులు కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు .ఈ కార్యక్రమంలో ఉటుకూరి సురేష్, డెంగు సిద్దులు, నోముల చిన్న వెంకటేష్ , పెద్ద భాస్కర్ ,దడిగ రవి, కుర్రి సాయికుమార్, ఎర్రం ప్రవీణ్ ,ప్రశాంత్ ,శ్రీకాంత్, మల్లేష్, లోకేష్ ,నరేందర్, ఉపేందర్, కార్తీక్ ,రాజు ,సుధీర్ ,కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

యువత దృఢ సంకల్పం అలవర్చుకోవాలి

నవతెలంగాణ -ఆలేరుటౌన్

యువతలో ఆత్మవిశ్వాసం, పట్టుదల, దృఢ సంకల్పం పై రచనలు ప్రసంగాలతో చైతన్య వంతులను చేసిన శ్రీ స్వామి వివేకానందని ఆదర్శంగా తీసుకొని ఆయన దృఢ సంకల్పాన్ని అలవర్చుకోవాలని మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ పడాల శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అట్లాస్ బుక్స్ పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో కిలిమంజారో శిఖర అధిరోహితుడు బిరుకూరి ప్రదీప్,వార్డు కౌన్సిలర్ సంఘ భూపతి, చిరుగ శ్రీనివాసు, జాయంగిర్, పులిపలుపుల మహేష్, పగడాల శ్రీనివాస్ ,కళ్లెం రాజు, అయిలి సందీప్, కుడికాల మురళి, తోట మల్లయ్య, సముద్రాల కల్పన, పస్తం ఆంజనేయులు, సీనియర్ నాయకులు పత్తి రాములు, తోట వెంకటయ్య, కటకం నందనం, బందెల సుభాష్, పూల హనుమంత్, పేరపు ఆనంద్, కంతుల శంకర్, ఎలగందుల రమేష్ , విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీ వైష్ణవి జూనియర్ కాలేజీలో ఫ్రెషర్స్ డే

నవతెలంగాణ -భువనగిరిరూరల్



జిల్లా కేంద్రంలోని శ్రీ వైష్ణవి జూనియర్ కళాశాల ఫ్రెషర్స్, ఫేర్వెల్ పార్టీ వేడుకలు ఏఆర్ గార్డెన్ లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కళాశాల కరస్పాండెంట్ పడాల శ్రీనివాస్ హాజరై, మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని వాటిని సాధించే దిశగా కృషి చేయాలని కోరారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ సోమచంద్, కళాశాల ప్రిన్సిపల్ మధిర మల్లేశం లు మాట్లాడుతూ జీవితంలో ఎదగాలంటే క్రమశిక్షణ ముఖ్యమన్నారు. భువనగిరి జిల్లాలో అత్యంత నాణ్యమైన విద్యను అందిస్తూ రాష్ట్రస్థాయిలో ర్యాంకులను సాధిస్తున్న ఏకైక విద్యాసంస్థ శ్రీ వైష్ణవి జూనియర్ కళాశాల అన్నారు.విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు చూపరులను అలరించాయి.

రూ.20వేల ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-చౌటుప్పల్



మండలంలోని ధర్మోజిగూడెం గ్రామానికి చెందిన దాసరి కిష్టయ్యకు మెరుగైన వైద్య సహాయం కోసం గురువారం మున్సిపల్ కేంద్రంలోని రాజీవ్ స్మారక భవనంలో రాజీవ్ ట్రస్టు చైర్మన్ డాక్టర్ రావుల మాధవరెడ్డి సహకారంతో రూ.20వేల ఆర్థికసాయాన్ని ట్రస్టు కార్యదర్శి ఎ ష్ ు ఎ . ఖ య ు ్య ష్ ు అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్ల నర్సింహ, వల్లబోతు నారాయణ, బత్తుల శ్రీహరి, రాచకొండ భార్గవ్, ఊదరి శ్రీనివాస్, కొంతం పద్మ, బద్రి పోచయ్య, ఊదరి శంకర్, దాకోజి సతీశ్, ఊదరి రవి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్విజ్ పోటీల్లో చందనకు ద్వితీయ స్థానం

నవతెలంగాణ-చౌటుప్పల్



రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ తెలంగాణ వారి ఆధ్వర్యంలో నిర్మల్ పట్టణంలో 50వ రాష్ట్రస్థాయి వైజ్ఞానిక గణిత, పర్యావరణం ఇనస్పైర్ అవార్డ్స్ ప్రదర్శన ఈ నెల 9 నుండి 11 వరకు నిర్వహించారు. ఇందులో తెలంగాణ రాష్ట్ర చౌటుప్పల్ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థిని జి.చందన పాల్గొని ట్రాన్స్ పోర్టు అండ్ టెక్నాలజీ విభాగంలో ఉత్తమ ప్రదర్శన ఇచ్చింది. రాష్ట్రస్థాయిలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో పాల్గొని ద్వితీయ స్థానం పొందింది. గురువారం పాఠశాలలో ప్రిన్సిపాల్ సరోజనమ్మ, ఉపాధ్యాయులు చందనను అభినందించారు.

నాగారం అంజయ్యకు సన్మానం

నవతెలంగాణ- అడ్డగుడూర్

ప్రభుత్వం నూతనంగా నియమించిన యాదాద్రి భువనగిరి జిల్లా గవర్నమెంట్ ప్లీడర్ నాగారం అంజయ్యను గురువారం భువనగిరి జిల్లా కోర్టులో బార్ అసోసియేషన్ హాలులో మోత్కూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ చిప్పల పల్లి మహేంద్ర నాద్ మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువా కప్పి సన్మానించి,శుభాకాంక్షలు తెలిపారు.

అంజయ్యకు పరామర్శ

నవతెలంగాణ -ఆలేరురూరల్

ఆలేరు మండలం శ్రీనివాసపురం గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నేత చౌడబోయిన అంజయ్య అనారోగ్య కారణంగా ఉన్నందున విషయం తెలుసుకున్న వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు జూకంటి పౌలు, బొమ్మ కంటే లక్ష్మీనారాయణ గురువారం వారి నివాసంలో కలిసి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట చౌడబోయిన సుధాకర్ ,తదితరులు ఉన్నారు

ఉపాధ్యాయుడిపై మనువాదుల దాడిని ఖండించండి

నవతెలంగాణ - భువనగిరి

నిజామాబాద్ జిల్లా కోటగిరి పాఠశాల ఉపాధ్యాయులు మల్లికార్జున పై జరిగిన మనువాదుల దాడిని ఖండించాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం గురువారం స్థానిక తిరందాసు గోపి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వివిధ ఉపాధ్యాయ, రాజకీయ పార్టీల ,ప్రజా సంఘాల, సామాజిక సంఘాల బాధ్యులు మాట్లాడుతూ మల్లికార్జున్ పై జరిగిన దాడి సరి కాదన్నారు. ఇది భావ ప్రకటన స్వేచ్ఛ పైన ప్రజాస్వామ్యం పైన జరిగిన దాడిగా అభివర్ణించారు. ఈ దాడికి పాల్పడిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశానికి యుఎస్పిసి జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు యాదయ్య మైలారం సత్తయ్య తొంట సత్యనారాయణ చంద్రమౌళిలు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ఈ సమావేశంలో నాయకులు ఎస్ భాస్కర్ బి నర్సిరెడ్డి ,నాగాటి వెంకన్న, ఎన్ లక్ష్మి నర్సింహారెడ్డి ,సామాజిక నాయకులు బట్టు రామచంద్రయ్య, బర్రె జహంగీర్, కొండమడుగు నరసింహ, బండారు రవివర్ధన్ ,బర్రె సుదర్శన్ ,సురుపంగ శివలింగం, సందెల రాజేష్ ,వనంరాజు, భాస్కర్ నాయక్ ,రాజు ,మహేష్, చిన్నయ్య, శ్రీనివాసచార్యులు, అయిపోతున్నారా మేడం కాచిరాజు జయప్రకాష్ ,మైలారం శివ ,జైనలుద్దీన్ ,వడ్డబోయిన వెంకటేష్, రాజేష్, బొడ్డు కృష్ణ వెంకన్న పాల్గొన్నారు.



వ్యకాస సభ్యత్వ నమోదు

నవతెలంగాణ -ఆలేరురూరల్

మండలంలోని శ్రీనివాసపురం గ్రామంలో గురువారంవ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌలు హాజరై మాట్లాడుతూ గ్రామంలో ఉపాధి పనులు కల్పించాలని, సబ్సిడీ బియ్యాన్ని ఎత్తివేసే విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షులు బొమ్మకంటి లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షురాలు చౌడబోయిన స్వప్న, సభ్యులు లావణ్య ,నిర్మల ,ఐలమ్మ ,సత్తయ్య ,సుధాకర్, ఐలయ్య, మౌనిక, నిర్మల, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

యాకేష్‌పై రౌడీషీట్ కేసు నమోదు

-ఎస్ఐహెచ్.రాఘవేందర్ గౌడ్

నవతెలంగాణ- భువనగిరిరూరల్

ఇటీవల బాలికలను కిడ్నాప్ చేసి పోక్సో చట్టం, రేప్ కేసు కింద అరెస్ట్ అయిన మేడబోయిన యాకేష్ పై రౌడీ షీట్ ఓపెన్ చేసినట్లు భువనగిరి రూరల్ ఎస్ఐ హెచ్ రాఘవేందర్ గౌడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అమ్మాయిలను, స్కూల్ పిల్లల పైన , తాగి రోడ్ల పైన వెళ్ళే వారి పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

బియ్యం పంపిణీ

నవతెలంగాణ -ఆలేరురూరల్

మండలంలోని మందనపల్లి గ్రామానికి చెందిన కడకంచి ఐలమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా పీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య వారి కుటుంబ సభ్యులను గురువారం పరామర్శించి 50 కిలోల బియ్యం పంపిణీచేశారు..ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు నోముల వెంకటేష్ ,నాయకులు చంద్రయ్య ,శంకర్ రెడ్డి, పద్మ, సిద్దులు, చంద్రయ్య, సురేష్ ,ధర్మా పాల్గొన్నారు.

ఆరుట్ల ఫౌండేషన్ సేవలు అభినందనీయం

నవతెలంగాణ -యాదగిరిగుట్ట

ఆరుట్ల కమలాదేవి రామచంద్ర రెడ్డి ఫౌండేషన్ సేవలు అభినందనీయమని సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు అన్నారు .గురువారం మున్సిపల్ పరిధిలోని కొత్త గుండ్లపల్లి లో ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధులకు చేతి కర్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహించడం హర్షణీయమన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధులు ఉద్యమానికి ఆదర్శంగా నిలిచి పేద ప్రజలను ఏకం చేసి పోరాటాల నిర్వహించిన ఆరుట్ల దంపతులపై పేరుపై ఫౌండేషన్ ఏర్పాటు కావడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఫౌండర్ ఆరుట్ల సుశీల దేవి



,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోల్లూరి రాజయ్య, బండి జంగమ్మ ,జిల్లా కమిటీ సభ్యులు బబ్బూరి శ్రీధర్ ,మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్ ,బంగారు ముక్కెర్ల పెంటయ్య పాకాల పాటి రాజు ,గ్రామస్తులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ - భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జగదేపూరు చౌరస్తాలోని, జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద, బీసీ సంక్షేమ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో క్యాలెండర్‌ను బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీనారాయణ గౌడ్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు తంగేళ్లపల్లి రవికుమార్,బీసీ ఉద్యోగ సంఘాల రాష్ట్ర నాయకులు, అశోక్, పేరపు రాములుపాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ- ఆలేరురూరల్

మండలం లోని పలు గ్రామాల్లో ఈనెల 18 నుండి మొదలుకొని 99 రోజుల వరకు కంటి వెలుగు కార్యక్రమం నిర్వహిస్తున్నామని మండల ఎంపీపీ గంధ మల్ల అశోక్ తెలిపారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో కంటి వెలుగు పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని మొత్తం 99 రోజులు కొనసాగుతుందని తెలిపారు. 18 సంవత్సరాలు పైబడిన వారికి స్కానింగ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ రావు ,ఎంపీ ఓ సలీం ,డాక్టర్ నవీన్ కుమార్, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : కంటివెలుగుపై మండలంలోని బొల్లెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోగల ప్రజా ప్రతినిధులకు, వైద్య ఆరోగ్య సిబ్బందికి గురువారం ఎంపీడీవో సమావేశ మందిరంలో అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్ మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని కంటి వెలుగు శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భువనగిరి జడ్పిటిసి సుబ్బారు బీరు మల్లయ్య, జడ్పీ డిప్యూటీ సిఈ ఓ శ్రీనివాసరావు, ఎంపీడీవో గుత్తా నరేందర్ రెడ్డి, మండల ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ యామిని, ఎంపీఓ అనురాధ దేవి,తదితరులు పాల్గొన్నారు.



మోడీ కార్మిక వ్యతిరేకవిధానాలపై పోరాడాలి

నవతెలంగాణ-సూర్యాపేట

దేశ ప్రధాని మోడీ అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.గురువారం పట్టణంలోని ఆ సంఘం జిల్లా కార్యాలయంలో భవన నిర్మాణ కార్మికసంఘం రాష్ట్ర కమిటీ ముద్రించిన 2023 క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు.మోడీ ప్రభుత్వం ప్రజలపై పెను భారాలు మోపుతూనే ఈ దేశానికి సంపదను సృష్టిస్తున్న కార్మిక వర్గంపై దాడి చేస్తుందని విమర్శించారు.



బ్రిటీష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న అనేక కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం కుదించి నాలుగు లేబర్‌కోడ్‌లుగా కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా తెచ్చిందన్నారు. ఈ లేబర్‌కోడ్‌ల వల్ల కార్మికులకు కనీస వేతనచట్టం అడిగే హక్కు లేకుండా చేస్తుందన్నారు.పెట్టుబడుదారులకు అధిక లాభాల కోసం తిరిగి 12 గంటల విధానాన్ని తీసుకొస్తున్నారని విమర్శించారు.మోడీ ప్రభుత్వం ప్రజలకు కలిగే మేలు కంటే కార్పొరేట్ శక్తులకు అనుకూలమైన చట్టాలను చేస్తుందని విమర్శించారు.ఏప్రిల్ 5వ తేదీన చలో పార్లమెంట్ పిలుపుతో లక్షలాదిమంది కార్మిక వర్గం ఢిల్లీకి బయల్దేరుతుందన్నారు.ప్రజాప్రతినిధుల దుబార ఖర్చులకు సంక్షేమ నిధులను మళ్లించవద్దన్నారు.భవన నిర్మాణ కార్మికులకు టూవీలర్, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ప్రమాదబీమా సౌకర్యం, పింఛన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం .రాంబాబు, భవన నిర్మాణకార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అనంతులమల్లయ్య, ఎలక సోమయ్యగౌడ్, చల్లా జయకృష్ణ, ఉపాధ్యక్షులు పల్లపు తిరుమలేష్,సహాయ కార్యదర్శి బాలాజీనాయక్, జడ్డుసుజాత, గంటవెంకన్న, ఉగ్గు సైదులు, జడ్డు బాలశౌరిరెడ్డి, లింగయ్య, శ్రీనివాస్,శేఖర్, హనుమంతు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ పోటీలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ఈ పోటీలలో 8 టీములు పాల్గొనగా రెండు టీములు గెలుపొందాయని తెలిపారు ప్రభుత్వ బాలురఉన్నత పాఠశాల విద్యార్థుల టీం ఒకటి సోషల్ వెల్ఫేర్ విద్యార్థుల పాఠశాల టీం గెలుపొందాయన్నారు.యువకులను ప్రోత్సహించేందుకు ఇటువంటి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు.

డీటీఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-తిరుమలగిరి

మండలంలోని వ్యవసాయ మార్కెట్‌యార్డులో గురువారం డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు జి. ఆనందభాస్కర్ ఆధ్వర్యంలో మార్కెట్ హమాలీల సమక్షంలో 2023 క్యాలెండర్,డైరీని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీటీఎఫ్ వృత్తి,నిబద్ధత,సామాజిక బాధ్యతలకు కట్టుబడి ఉంటుం దన్నారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షులు గుడిపాటినరేష్, జీ.వెం కటేశ్వర్లు, హమాలీసంఘం అధ్యక్షులు ఏనుగురామచంద్రు, హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

పెన్‌పహాడ్ :మండలకేంద్రంలో గురువారం రాష్ట్రీయ విద్యార్థి సేన పరిషత్ 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను తహసీల్దార్ శేషగిరిరావు, ఎస్ఐ బత్తిని శ్రీకాంత్‌గౌడ్, మండలపరిధిలోని చీదేళ్ల గ్రామంలో పీఆర్టీయూ రాష్ట్ర నాయకులు మేకల రాజశేఖర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం గౌరవ సలహాదారుడు గుండు లక్ష్మీనారాయణ,రాష్ట్రఅధ్యక్షుడు బంటుసందీప్, జిల్లాఅధ్యక్షులు చామకూరి మహేందర్, మండలఅధ్యక్షుడు ఎరుకలరాకేష్, నాయకులు బంటుశివ, వెంగయ్య, మహేష్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు జీతాలు పంపిణీ

నవతెలంగాణ-కోదాడరూరల్

ఐదు నెలలుగా జీతాలు లేకుండా పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు ఎట్టకేలకు గురువారం మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, వైస్‌చైర్మెన్ వెంబడి పద్మ మధు ఆధ్వర్యంలో 5 నెలల జీతాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ దయవల్లనే కార్మికులకు జీతాలు వచ్చాయని తెలిపారు కార్మికుల ఉద్యోగాలకు భద్రత కూడా కల్పించాలని కోరారు.వారి సమస్యలు పరిష్కరించాలని, వారిని ఉద్యోగంలో కొనసాగేలా చూడాలని కోరారు.ఈ క్రమంలో కౌన్సిలర్లు, బీఆర్ఎస్‌నాయకులు, మున్సిపల్‌సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ రాష్ట్ర మహాసభల పోస్టరావిష్కరణ

చింతలపాలెం :మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీఎస్‌యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో ఐదవ రాష్ట్ర మహాసభల విజయవంతం కోసం ఆ సంఘం జిల్లా కార్యదర్శి శ్రీదేవి పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెడ్మాస్టర్ నారాయణరావు, మండల ప్రధాన కార్యదర్శి బాబు, మండల ఉపాధ్యక్షురాలు మణికుమారి, మండల పరిషత్ పాటశాల చంద్రకళ పాల్గొన్నారు.

మాణిక్యరావుఠాక్రేను కలిసిన పోత్నక్‌ప్రమోద్‌కుమార్

నవతెలంగాణ-భువనగిరి

హైదరాబాద్ గాంధీ భవన్ లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన ఇన్‌చార్జిగా నియమింపబడిన మాణిక్యరావు ఠాక్రే ను టీపీసీసీ కమిటీ అధ్యక్షులు ఎను ముల రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమా వేశంలోటీపీసీసీ ప్రధాన కార్య దర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. మెమొంటో బహుకరించారు.



మహిళలకు ప్రాధాన్యతనిస్తున్న ప్రభుత్వం

నవతెలంగాణ-సూర్యాపేట



సూర్యాపేటలో...

రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అత్యంత ప్రాధాన్యతిస్తుందని,వారికి అన్ని రంగాల్లోనూ మంచి అవకాశాలు లభిస్తున్నాయని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు.గురువారం స్థానిక సద్దలచెరువు మినీట్యాంక్‌బండ్ వద్ద వాసవి క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన సంక్రాంతి ముగ్గుల పోటీల కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి జిల్లాలోని మహిళలకు కీలక పదవులు ఇచ్చి గౌరవించారన్నారు.మంత్రి సహకారంతో జిల్లా అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు. జిల్లాకేంద్రంలో మెడికల్ కాలేజీ, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, రోడ్లనిర్మాణం, మినీట్యాంక్ బండ్ నిర్మాణం జరిగాయని తెలిపారు.మినీట్యాంక్ బండ్ పట్టణంలో జరిగే ఉత్సవాలు, వేడుకలకు కేంద్రంగా మారిందన్నారు.ఇటీవల ఆర్యవైశ్య విద్యార్థినికి సూర్యాపేట మెడికల్ కాలేజీలో ఉచితంగా సీటు లభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.వాసవి క్లబ్‌ల ఆధ్వర్యంలో ముగ్గులపోటీలు, వంటల పోటీలు నిర్వహించడం పట్ల అభినందనలు తెలిపారు. ముగ్గులపోటీలు, వంటలపోటీలలో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్‌పర్సన్ ఉప్పల లలితాదేవిఆనంద్, వాసవి క్లబ్ గవర్నర్ వి.వి.గురుమూర్తి, ఐపీసీలు సింగిరికొండ రవీందర్, గుండా శ్రీధర్, బండారు సత్యనారాయణ, తోట శ్యామ్‌ప్రసాద్, గుండా శ్రీదేవి, బిక్కుమళ్ల కృష్ణ, పీవీ లక్ష్మీనారాయణ, వాసవి క్లబ్ ప్రెసిడెంట్ బెలిదె శ్రీనివాసులు, కార్యదర్శి చల్లా లక్ష్మయ్య, ట్రెజరర్ బోనగిరి కృష్ణ, వాసవి సుధాకర్, విజన్ ప్రెసిడెంట్ సోమా పద్మ చిట్టిమల్లి సంతోషి కార్యదర్శి, గట్టు భవాని ట్రెజరర్, వాసవి వనిత క్లబ్ ప్రెసిడెంట్ కలకోట అనిత, సెక్రటరీ పసుపర్తి జ్యోతి, ట్రెజరర్ చల్లా శ్రీలక్ష్మి, వాసవి కపుల్స్ క్లబ్ ప్రెసిడెంట్ తొనుకునూరి సంతోష్ స్వేత, బుద్ద శ్రీనివాస్ గుప్త సౌమ్య సెక్రటరీ, పోలిశెట్టి ఉమేష్ రమ్య ట్రెజరర్, రీజియన్ చైర్మన్ లు కలకోట లక్ష్మయ్య పాల్గొన్నారు.

విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నతశిఖరాలను అధిరోహించాలని జెడ్పీటీసీ జీడి భిక్షం అన్నారు.గురువారం జిల్లాకేంద్రంలోని రాయినిగూడెం సమీపంలో ఉన్న శాస్త్ర స్కూల్‌లో నిర్వహించిన సంక్రాతి సంబురాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు.స్కూల్‌ను ఒక మంచి పల్లెటూరిలాగా అందంగా తయారు చేయడం అభినంద నీయమన్నారు.ముగ్గుల పోటీలు నిర్వహించడం, చిన్నారుల వేషధారణ ఎంతో ఆకర్షనీయంగా ఉందని స్పష్టం చేశారు. మంచివిద్యతో పాటు మంచి వాతావరణాన్ని పరిచయం చేయడం కూడా మంచిదన్నారు.ఈ సంక్రాంతి అందరి జీవితాలలో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు చదువుతో పాటు నైతికవిలువలు, వారి భాద్యతలను గుర్తుచేస్తున్న శాస్త్ర స్కూల్ యాజ మాన్యాన్ని ప్రత్యేకంగా ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గంగా భవాని, ప్రిన్సిపాల్, స్కూల్ చైర్మెన్ చంద్రశేఖర్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : మన సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించాలని మేరీ మదర్ పాఠశాల ప్రిన్సిపాల్ మేరీ విజ్జి అన్నారు.సంక్రాంతి వేడుకలను గురువారం మండలకేంద్రంలోని మేరీమదర్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ పాఠశాల ప్రిన్సిపాల్ మేరీ విజ్జి మాట్లాడుతూ విద్యతో పాటు, సంక్రాంతి యొక్క విశిష్టతను,సాంస్కృతి, సంప్రదాయాలను వివరి ంచడమే తమ కర్తవ్యమన్నారు.ఈ మేరకు భోగి మంటల బొమ్మల కొలువులు, రంగురంగుల హరివిల్లులు, హరిదాసుల కీర్తనలు,గొబ్బెమ్మలతో, ఎడ్లబండి ప్రతిమలతో పాఠశాల ప్రాంగణం సంక్రాంతి సంబురాలతో నిండిపోయాయి. అనంతరం ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో పాంశాలఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అర్వపల్లి : మండలంలోని తిమ్మాపురం జెడ్పీ హెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా 6 నుంచి 10వ తరగతి విద్యార్థినులు రంగు రంగుల, ఆకర్షణీయమైన ముగ్గులు వేసి అలరించారు.ఆయా ముగ్గుల నుంచి ఫస్ట్,సెకండ్, థర్డ్ ప్రైజ్‌లను మహిళా ఉపాధ్యాయులు ఎంపిక చేశారు.వారికి ఈ నెల 26న జరగనున్న రిపబ్లిక్ డే ఉత్సవాలలో బహుమతులను ప్రదానం చేస్తామని ఇన్‌చార్జి హెచ్ఎం చాంప్ల తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు స్నేహలత, కృష్ణయ్య, కొండ వెంకన్న ,ఎన్.వెంకన్న, మాధవి, సునంద, పీఈటీ సైదులు, మహబూబ్‌అలీ,శీనయ్య పాల్గొన్నారు.

నూతనకల్ : మండలకేంద్రంతో పాటు మండలపరిధిలోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలో ముందస్తు సంక్రాంత్రి సంబురాలు నిర్వహించారు. మండలకేంద్రంలోని విజయమేరీ, నాగార్జున, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ముగ్గులపోటీలను నిర్వహించడంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు ముగ్గులను అందంగా వేయడంతో పాటు నృత్య రూపకల్పనలను అత్యద్భుతంగా ప్రదర్శించి చూపరులను ఆకట్టుకున్నారు.ఈ కార్యక్ర మంలో ప్రభుత్వ పాఠశాలల కాంప్లెక్స్ హెచ్ఎం దామెర శ్రీనివాస్, నాగార్జునఉన్నత పాఠశాల హెచ్ఎం మారగాని విజయలక్ష్మి, విజయమేరీ ఉన్నత పాఠశాల హెచ్ఎం సిస్టర్ సబీనా, ఉపాధ్యా యులు బోసుబాబు, సలేహాభేగం, రాములు, గుర్రం యాదగిరిగౌడ్, సందీప్, సాయిరాం, రమేష్, వెంకటేశ్వర్లు, వీరన్న, రాజేశ్వరి, శ్రీలత, ప్రియాంక, మాధవి, యస్.రాజేశ్వరి, మౌనిక పాల్గొన్నారు.

గరిడేపల్లి : మండలపరిధిలోని గడ్డిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో ముగ్గుల పోటీలను నిర్వహి ంచారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సువర్ణ, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్ : పట్టణంలోని గ్లోబల్ పాఠశాల ఆధ్వర్యంలో ముగ్గులపోటీలు నిర్వహి ంచారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం శ్రీని వాస్‌రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థినులు వివిధ రకాల ముగ్గులతో ప్రతిభను కనబరుస్తూ అందమైన ముగ్గులు వేశారన్నారు. అనంతరం విద్యార్థినులకు ప్రథమ,ద్వితీయ బహుమతులను ప్రకటించి వారికి అందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాలలోని ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సూర్యాపేటరూరల్ : సంప్రదాయానికి ప్రతీక సంక్రాంతి పండుగ అని వికాస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆడేపు రమేష్ అన్నారు.సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని రాయనిగూడెం గ్రామ సమీపంలో గల వికాస్ ఫార్మసీ కళాశాలలో సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆడెపు రమేష్ మాట్లాడుతూ ముగ్గుల పోటీలు సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలు ఈ ముగ్గుల పోటీలు ముగ్గులు వేయడం వల్ల వ్యాయామంతో పాటు, విద్యార్థులలో సృజనాత్మకత పెరుగుతుందన్నారు. అదేవిధంగా విద్యార్థులకు పతంగి పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కిశోర్, వీలమ్మ, నరేష్, ఉపాధ్యాయులు నరేష్, సంధ్య, జ్యోతి, అరుణ, ఆదిలక్ష్మి, బోధన్ పాల్గొన్నారు.

భారతదేశానికి మార్గదర్శకుడు స్వామి వివేకానందుడు

హుజూర్‌నగర్ : వివేకానందుడు భారతదేశానికి మార్గదర్శకుడని స్వామి వివేకానంద కమిటీ అధ్యక్షుడు పస్యా శ్రీనివాస్‌రెడ్డి, సీఐ రామలింగారెడ్డి అన్నారు.స్వామి వివేకానందుడు 161 జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గూడెం శ్రీనివాస్, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పోలిశెట్టి నర్సింహారావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సామలశివారెడ్డి,గజ్జి ప్రభాకర్, గెల్లి అప్పారావు, గుండ రమేష్, కుక్కడం రామ్మోహన్‌రావు, దయానంద్, గొట్టె వెంకట్రామయ్య,తన్నీరు మల్లికార్జున్, ఎల్లావుల రాములు, పాలకూరి బాబు ,ఎస్సై వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

తుంగతుర్తి: మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్‌కళాశాలలో నేడు స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద చిత్రపటానికి నివాళులర్పించారు.జాతీయ యువజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చరిత్ర అధ్యాపకుడు నాగేశ్వరరావు స్వామి వివేకానందుని యొక్క జీవిత చరిత్రను, యువతకి ఇచ్చిన సందేశం గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు పి.పుల్లయ్య, పి.గణేష్,అధ్యాపకులు నాగయ్య,ప్రమీల, భగత్‌సింగ్, మధుకర్, రాంబాబు, ప్రదీప్, శోభారాణి, సంతోష్, దయాకర్ వసంత, సోనీ, రాజు అధ్యాపకేతర సిబ్బంది చంద్రకాంత్, చంద్రశేఖర్, భూమన్న, అనురాధ, విద్యార్థులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : లయన్స్ క్లబ్,జయహో స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు నిర్వహించారు.పట్టణంలోని మార్కెట్ కార్యాలయం ఎదుట స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు రామచంద్రయ్యగౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు, లయన్స్ క్లబ్ కార్యదర్శి ఐత శ్రీనివాస్, కోశాధికారి సురేష్‌యాదవ్, కాలియా, జయహో స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు చిలకల ప్రకాష్‌యాదవ్, ఎల్సోజు ఉపేంద్రాచారి, దేవులపల్లి గణేష్, అశోక్ జీకే, ఎంపీఎస్ కడెం లింగన్న, ఎలిసోజు చంటి, పాలబిందెల ఉపేందర్, వెంకటేశ్, పాలబిందెలమహేష్, కట్కూరిఉపేందర్, పరుశరామ్, గాదరబోయిననగేష్, యువకులు పాల్గొన్నారు.

సూర్యాపేట: యువత స్వామి వివేకానంద ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ తెలిపారు.స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఉన్న వివేకానంద విగ్రహాన్నికి పూలమాలలేశారు. అనంతరం జరిగిన వివేకానంద జయంతి ఉత్సవం ఆయన మాట్లాడారు.ఈ సంధర్భంగా వివేకానంద ఉత్సవ కమిటీ నిర్వహించిన పోటీలలో గెలుపొందిన యువతకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, గ్రంథాలయకమిటీ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, జిల్లా యువజన, క్రీడల అధికారి బి.వెంకట్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ పి.రామానుజులరెడ్డి, 25వ వార్డు కౌన్సిలర్ ఆకుల కవిత లవకుశ,వివేకానంద ఉత్సవ కమిటీ అధ్యక్షులు అంగిరేకుల నాగార్జున, ఉత్సవ కమిటీ సభ్యులు కర్నాకర్, శ్యాంప్రసాద్, ప్రభాకర్, శ్రీధర్, పట్టణ ప్రముఖులు, మున్సిపల్ కౌన్సిలర్లు యువత పాల్గొన్నారు.

గరిడేపల్లి :స్వామి వివేకానందుడి జీవితం నేటితరం యువతకు స్ఫూర్తిదాయకమని గరిడేపల్లి ఎస్సై కొండల్ రెడ్డి అన్నారు. స్వామి వివేకానంద జయంతి, జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా గడ్డిపల్లి చత్రపతి శివాజీ సేవాసమితి ఆధ్వర్యంలో ఆదర్శ పాఠశాల మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల విజేతలకు ఆయన బహుమతులు ప్రదానం చేశారు.వివేకానందుడి చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం సువర్ణ, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సుధాకర్, సేవా సమితి అధ్యక్షులు కొలిపాక జగదీష్, ఉపాధ్యాయులు రాము, చిన్నప్ప, రవీందర్, వీరబాబు, యూత్ సభ్యులు కృష్ణ, వాసు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును విజయవంతం చేయాలి

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వెలుగు పథకం రెండు దఫా జనవరి 18 నుండి మొదలవుతుందని కంటి వెలుగు ప్రోగ్రాం ఆఫీసర్ పరిపూర్ణా చారి,చౌటుప్పల్ మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీలక్ష్మి లు తెలిపారు. చౌటుప్పల్ మండల పరిషత్ కార్యాలయంలో పథకం అమలుపై మండల ప్రజా ప్రతినిధులు, అంగన్వాడి, హెల్త్, ఉపాధి హామీ, ఐకెపి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు తో గురువారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చౌటుప్పల్ మండలంలో 2 టీములుగా, మున్సిపాలిటీలో ఒక టీముగా ఈనెల 18 నుండి కంటి వెలుగు వైద్య పరీక్షలు కొనసాగుతాయని తెలిపారు. ఒక్కో టీంలో మెడికల్ ఆఫీసర్, సూపర్వైజర్, ఆప్తమాలజిస్ట్, ఇద్దరు ఏఎన్ఎంలు, ముగ్గురు ఆశా వర్కర్లు ఉంటారని పేర్కొన్నారు. 18 సంవత్సరాలు పైబడిన వారందరికీ కంటి వైద్య పరీక్షలు చేస్తారని స్పష్టం చేశారు. గ్రామపంచాయతీ, మున్సిపల్ వార్డు కేంద్రాలుగా క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కంప్యూటర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, కళ్లద్దాలు అందజేస్తారని చెప్పారు. సర్జరీలు అవసరం ఉన్నవారికి ఇతర చికిత్సలకు ఉచితంగా చేయడం జరుగుతుందని తెలిపారు.

ప్రభుత్వం ఇచ్చే నిర్వహణ ఖర్చులు సరిపోవు.

ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి

కంటి వెలుగు పథకం అమలులో గ్రామాల్లో నిర్వహించే క్యాంపు కోసం గ్రామ పంచాయతీలకు ఇచ్చే నిర్వహణ ఖర్చు ఏ మాత్రం సరిపోదని ఎంపీపీ తాడూరు వెంకటరెడ్డి అన్నారు. గ్రామపంచాయతీలో సరైన వసతులు లేవు. వచ్చే సిబ్బందికి, బయట టెంట్ కుర్చీలకు ప్రభుత్వం ఇచ్చే రూ.2500లతో సర్పంచులు నిర్వహించలేరని ఆయా గ్రామాల సర్పంచులు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. నిర్వహణ ఖర్చులు కనీసం రోజుకు రూ.10వేలు అయినా అవసరం ఉంటాయని కోరారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి, జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, ఎండిఓ సందీప్ కుమార్ , మెడికల్ ఆఫీసర్ కాటంరాజు, ఆయా గ్రామాల సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ మండలంలోని గ్రామపంచాయితీల వారిగా కంటి వెలుగు షెడ్యూలు ఇలా..

చింతలగూడెం - జనవరి 18,19లలో ,.దండు మల్కాపురం- జనవరి 18నుండి ఫిబ్రవరి 7వరకు. అల్లాపూరం - జనవరి 24 నుండి జనవరి 26 వరకు,. దామెర - జనవరి 25 నుండి జనవరి 30వరకు,5. అంకిరెడ్డిగూడెం - జనవరి 31 నుండి ఫిబ్రవరి7వరకు, ఆరెగూడెం - ఫిబ్రవరి 08నుండి ఫిబ్రవరి 17 వరకు,7. పంతంగి - ఫిబ్రవరి 08 నుండి ఫిబ్రవరి 24వరకు, 8. చిన్నకొండూరు - ఫిబ్రవరి 20 నుండి మార్చి 3 వరకు 9. నేలపట్ల - ఫిబ్రవరి 26 నుండి మార్చి 06 వరకు, దేవలమ్మ నాగారం- మార్చి 6 నుండి మార్చి21 వరకు, మసీదుగూడెం- మార్చ్ 08 నుండి మార్చి 13 వరకు, తుప్రాన్ పేట - మార్చి 31 నుండి ఏప్రిల్ 11 వరకు, 13. ఎల్లం బావి - మార్చి 29 నుండి ఏప్రిల్ 6 వరకు,పెద్ద కొండూరు - మార్చి 23 నుండి మార్చి 29, ధర్మాజీగూడెం - మార్చి 23 నుండి మార్చి 28 వరకు, మందొల్లగూడెం - మార్చి 14 నుండి మార్చి 21 వరకు, ఎనగంటి తండా - మే02 నుండి మే 5 వరకు18. పీపల్ పహడ్ - ఏప్రిల్ 12 నుండి ఏప్రిల్ 25 వరకు, కైతాపురం - మే 3 నుండి మే 5 వరకు, కాట్రేవు - మే 9 నుండి మే 11 వరకు, కొయ్యలగూడెం - మే 12 నుండి మే 24 వరకు ,ఎస్.లింగోటం - జూన్ 2 నుండి జూన్ 15 వరకుచ23. జై కేసారం. - ఏప్రిల్ 17 నుండి మే 2 వరకు,24. గుండ్ల బావి - ఏప్రిల్ 10 నుండి ఏప్రిల్ 13 వరకు, 25. కుంట్లగూడెం - మే 25 నుండి జూన్ 1 వరకు ఎల్లగిరి - ఏప్రిల్ 26 నుండి మే1వరకుచ ఈ షెడ్యూల్ ప్రకారం మండలంలోని గ్రామపంచాయితీల ఆవరణలో కంటి వెలుగు పథకంలో భాగంగా గ్రామంలోని 18 సంవత్సరాలు పైబడి ఉన్న ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహిస్తారు. ఆధార్ కార్డుతో రిజిస్ట్రేషన్ చేసుకొని ప్రతిరోజు గ్రామీణ ప్రాంతాల్లో 300 మందికి, మున్సిపాలిటీలలో 400 మందికి కంటి పరీక్షలు చేస్తారు

కాంగ్రెస్‌హయాంలోనే అభివృద్ధి

నవతెలంగాణ- ఆలేరు రూరల్

కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అభివృద్ధి జరిగిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కాంతి నాగరాజు పేర్కొన్నారు. గురువారం మండలం లోని శారజిపేట గ్రామంలో బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికి ఆర్థిక సహాయం అందజేసిందని గుర్తు చేశారు. ఇతర పార్టీల వారు సీఎం సహాయనిధికి అప్లయి చేసుకుంటే చెక్కులను బీఆర్ఎస్‌లోకి వస్తనే అందజేస్తామని ఆర్డర్ వేస్తున్నారని తెలిపారు. ఎవరికైనా సీఎం సహాయనిధి అందజేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చిలుక కిష్టయ్య, గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు పెండ్యాల నాగరాజు, పార్టీ నాయకులు ఉదయ్, అనిల్ ,లాలూ ప్రసాద్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు..

కృషి ఐటీఐలో క్యాంపస్ సెలక్షన్స్

భువనగిరి :కృషి ఐటిఐ స్థాపించిన సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం క్యాంపస్ ప్లేస్మెంట్లలోవిద్యార్థులు సత్తా చాటుతున్నారని కృషి ఐటిఐ కళాశాల చైర్మెన్ దరిపల్లి నవీన్ కుమార్ . కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ తెలిపారు. గురువారం కృషి ఐటిఐ ఆవరణలో ఐఎస్ఎస్ ఫెసిలిటి సర్వీసెస్ ఆధ్వర్యంలో క్యాంపస్ సెలక్షన్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించడమే కృషి యొక్క లక్ష్యమన్నారు. ఇంటర్వ్యూలో 54 మంది విద్యార్థులు పాల్గొనగా అందులో 43 మంది సెలెక్ట్ కావడం గర్వంగా ఉందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఐఎస్ఎస్ ఫెసిలిటీ సర్వీసెస్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ బద్దం నరేందర్ ,కళాశాల ప్రిన్సిపాల్ నామోజు రమేష్ , శ్యామ్, నాగమల్లేష్, పాండురంగం పాల్గొన్నారు.

వివేకానందున్ని యువత ఆదర్శంగా తీసుకోవాలి

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

సమాజంలోని యువత వివేకానందుడి బోధ నలను ఆదర్శంగా తీసుకోవాలని ఎంపీటీసీ జెల్లా ఈశ్వరమ్మ అన్నారు. స్వామి వివేకానంద 160వ జయంతి కార్యక్రమాన్ని కొయ్యలగూడెం గ్రామంలో పద్మజ్యోతి యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వివేకా నందుడి విగ్రహానికి పూల మాలలు వేశారు. యువజన దినోత్సవ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. యువజన సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు గడ్డం నరసింహ, మాజీ సర్పంచ్ మాచర్ల కృష్ణ, జయ శంకర్, సత్యనారాయణ, యాదగిరి, బాలరత్నం, ఉపేందర్, మధుసూదన్ ు పాల్గొన్నారు.

భువనగిరిరూరల్ : మండలంలోని వీరవెల్లి గ్రామంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా సంఘ సేవకులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ కస్తూరి లక్ష్మీనారాయణ యువ సైన్యం ఆధ్వర్యంలో శోకం వేమన కృష్ణ నిర్వహణలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్ర మలో డాక్టర్ లక్ష్మీ నారాయణ ఈ కార్యక్రమంలో సర్పంచ్ తంగెళ్లపల్లి కల్పనా శ్రీనివాసచారి, ఎంపీటీసీ కంచి లలిత మల్లయ్య, రైతుబంధు సమితి మండల కన్వీనర్ కంచి మల్లయ్య, ఉప సర్పంచ్ కరిమలమ్మ జార్జి, కార్యక్రమ నిర్వాహకుడు వేమనకృష్ణ , దాచెపల్లి వెంకటేష్,పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : ఆలేరు మండలం కొలను పాక గ్రామంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మిట్టపల్లి భాస్కర్ భోగ శ్రీనివాస్, ములుగు రాజు, కుమ్మరిండ్ల లక్ష్మీ, కుమ్మరిండ్ల నరేందర్, మాసాపేట రాజు , కుమ్మరిండ్ల రామకృష్ణ, అంకిరెడ్డి శ్రీనివాస్, గంధమల్ల రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలో గురువారం మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ పడాల



చౌటుప్పల్‌లో..

శ్రీనివాస్, శ్రీ రామకృష్ణ విద్యాలయం కరస్పాండెంట్ బండిరాజుల శంకర్, ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ సూర్య నారాయణ, యువజన సంఘాల ప్రతినిధులు రైల్వే గేట్ కూడలిలోని వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి జాతీయ యువజన దినోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కిలిమంజారు శిఖర అధిరోహితుడు బిర్కారి ప్రదీప్, ఎన్సిసి అధికారి దూడల వెంకటేష్, పత్తి సాయి, పత్తి ఇద్రి, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : స్వామి వివేకానంద ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకొని తమ పునాదులకు బంగారు బాట వేసుకోవాలని సర్పంచ్ సుర్వి గోవింద్ గౌడ్ , ఎంపీటీసీ బొయిని లతనర్సింహ అన్నారు.స్వామి వివేకానంద మండలంలోని మేడిపల్లి గ్రామంలో విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు వేముల నరేష్,మజీ సర్పంచ్ మోటే రమేష్, బొమ్మకంటి మల్లేష్, హిందు వాహిని జిల్లా అధ్యక్షులు పంచెద్దుల భరత్ ,కార్యదర్శి సంతోష్,గ్రామ అధ్యక్షులు సుర్వి భరత్, గ్రామస్తులు పైల్ల లక్ష్మా రెడ్డి , సిద్దెంకి శ్రీనివాస్, మోటే కొండల్ రాజు ,తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి : జిల్లా యువజన , క్రీడల శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జన్మదినం సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా వివేకానందస్వామి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ వివేకానంద ఆశయాలను సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు గ్రంథాలయం చైర్మెన్ జడల అమరేందర్ డిఆర్‌డిఓ ఉపేందర్ రెడ్డి జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొలుపుల అమరేందర్,జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి కె. ధనుంజయులు, వైస్ చైర్మెన్ చింతల కిష్టయ్య మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వివేకానందస్వామి విగ్రహానికి పీసీసీ డెలిగేట్ మెంబర్ తంగేళ్ల పల్లి రవి కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ కౌన్సిలర్లు. వడి చెర్ల లక్ష్మీ కృష్ణ యాదవ్. కైరం కొండ వెంకటేష్. నజిమసలాఉద్దీన్.పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు.పిట్టలబాలరాజు.డాకురి ప్రకాష్. చల్ల



బొమ్మలరామారంలో..

గురుగుల రఘు బాబు. కూర వెంకటేష్.ఫయస్. రావుల రాజు. హరి. కుమార్ పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు స్వామి వివేకానంద విగ్రహానికి మున్సిపల్ మ3 చైర్మన్ బర్రె జహంగీర్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో 23వ వార్డు కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ బండ సోమవారం సర్పంచ్ నానం కృష్ణ యూత్ కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర కార్యదర్శి యనగండ్ల సుధాకర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకునూరి మహేందర్ పాల్గొన్నారు.

మోత్కూరు: యువత స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకుని తమ లక్ష్యసాధనకు కృషి చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ అన్నారు. స్వామి వివేకానంద 160వ జయంతి సందర్భంగా బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో గురువారం మోత్కూరులో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ఎస్ పట్టణ అధ్యక్షుడు నిలిగొండ మత్స్యగిరి, నాయకులు పోతరబోయిన నర్సింహ, చిలుకమర్రి బాబుచారి, పురుగులయాదగిరి పాల్గొన్నారు.

రక్తదానం మరొకరికి ప్రాణదానం

నవతెలంగాణ-మోత్కూరు

రక్తదానం మరొకరికి ప్రాణదానమని, యువత రక్తదానం చేయడంలో ముందుండాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి జిల్లా చైర్మెన్ డాక్టర్ జి.లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. జాతీయ యువజన దినోత్సవం, స్వామి వివేకానంద 160వ జయంతి సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, జీఎల్ఎన్ యువసేన ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కేంద్రంలోని లక్ష్మీ నర్సింహారెడ్డి ఆస్పత్రి ఆవరణలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ తీపిరెడ్డి సావిత్రితో కలిసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మెన్ కొణతం యాకూబ్ రెడ్డి, మాజీ చైర్మెన్ టి.మేఘారెడ్డి, రెడ్ క్రాస్ మండల చైర్మెన్ కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, సభ్యులు గుండగోని రామచంద్రు, పన్నాల శ్రీనివాస్ రెడ్డి, ఎస్. భాస్కరాచారి, చేపూరి సరస్వతి,కాయితాల నర్సిరెడ్డి, సిహెచ్.అంజయ్య, బద్దం నాగార్జునరెడ్డి, మహమ్మద్ అలీ, గుండు ప్రసాద్, దశరథ, అహ్మద్, రెడ్ క్రాస్ యూత్ అధ్యక్షుడు బీసు మత్స్యగిరి, బందారపు శేఖర్, పోచం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఉచిత రేషన్ బియ్యం ఇవ్వాలని ధర్నా

నవతెలంగాణ-మోత్కూరు

కేంద్ర ప్రభుత్వం పేదలకు ఇచ్చే సబ్సిడీ బియ్యాన్ని తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని వెంటనేఉపసంహరించుకుని యధావిధిగా



సబ్సిడీ, ఉచిత బియ్యం పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం మోత్కూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొల్లు యాదగిరి మాట్లాడుతూ పండుగ పూట పేదలకు ఇచ్చే బియ్యాన్ని కేంద్ర ప్రభుత్వం తగ్గించి ఇవ్వడం పేదల పొట్టకొట్టడమేనన్నారు. గతంలో పండుగల సందర్భంగా రేషన్ దుకాణాల నుంచి బియ్యంతో పాటు చక్కెర, నూనె, పప్పు, గోధుమలు, కిరోసిన్ ఇతర నిత్యావసర సరుకులు అందించేవారని, ఇప్పుడు కేవలం బియ్యానికే పరిమితం చేసి అవి కూడా అందకుండా చేయడం అన్యాయమన్నారు.అనంతరం తహసీల్దార్ షేక్ అహ్మద్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు రాచకొండ రాములమ్మ, చేనేత సంఘం జిల్లా కమిటీ సభ్యులు తాటి కరుణాకర్, అలివేల, చంద్రయ్య, వెంకయ్య, రంగయ్య ు పాల్గొన్నారు.

నీరాకు వేదామృతం పేరు పెడితే కించపరిచినట్టా?

అడ్డగూడూరు : సహజ సిద్ధమైన ప్రకృతి నుండి వచ్చిన స్వచ్ఛమైన నీరాకు వేదమృతం అని పేరు పెడితే కించపరిచినట్లు ఎలా అవుతుందని తెలంగాణ గౌడ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్ ప్రశ్నించారు . మండల కేంద్రంలో ని అంబేద్కర్ చౌరస్తాలో నల్ల జెండాలతో నిరసన తెలిపి ,స్థానిక పోలీసుస్టేషన్ లో ఎస్.ఐ. ఉదయ్ కిరణ్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మండల అధ్యక్షుడు పూజారి సైదులు ,కార్యదర్శి దేవంజిగౌడ్ , సోమన్న , బొమ్మగాని సైదులు , బుర్ర శ్రీనివాస్ గౌడ్ , కట్టం ,యాదగిరి , రాములు ,శ్రీహరి , గడ్డం సోమయ్య, గౌడ సంగం నాయకులు పాల్గొన్నారు.

న్యాయం చేయాలని వినతి

నవతెలంగాణ-భువనగిరి

ఎస్.ఐ,కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీ లో అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరుతూ వైఎస్ఆర్‌టీపీ జిల్లా అధ్యక్షులు అతహర్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రం లోని రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందచేసి నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు షకీల్, పట్టణ అధ్యక్షులు సాయి నివాస్, పట్టణ మైనారిటీ అధ్యక్షులు వాహెద్, పట్టణ యూత్ అధ్యక్షులు ఆమెర్, యూత్ కార్యదర్శి రాకేష్,, పాల్గొన్నారు.

జీఓ 60 ప్రకారం వేతనాలివ్వాలి

నవతెలంగాణ-భువనగిరి

ప్రభుత్వ హాస్పిటల్ లో పనిచేస్తున్న శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ గార్డు లకు జి ఓ నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమామ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన తెలంగాణ మెడికల్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాల పెంచాలని, జీవో నెంబర్ 60 ప్రకారం 15600 వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి సామల శోభన్ బాబు, మెడికల్ కాంటాక్ట్ కార్మికులు గుండు వాణి, మేడబోయిన లక్ష్మమ్మ, ఇస్తారమ్మ, అండాలు, లావణ్య, భరతమ్మ, ఉమా రాణి, స్వప్న, శారద, కృష్ణ పాల్గొన్నారు.

స్వామి వివేకానంద జయంతి వేడుకలు

నవతెలంగాణ- చింతపల్లి

ప్రతి ఒక్కరూ స్వామి వివేకానంద ఆశయ సాధన కోసం కృషి


చింతపల్లి

చేయాలని సర్పంచ్ కేశగోని రవీందర్ గౌడ్ అన్నారు. గురువారం చింతపల్లి మండలంలోని సాయి రెడ్డిగూడెంలో స్వామి వివేకానంద 160 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వివేకానంద యూత్ సభ్యులు, కే. మహేష్ ,జి. వెంకటేష్, బి. శంకర్,


మిర్యాలగూడ

ఎస్. రమేష్, ఎం. శ్రీశైలం, ఎం. శ్రీరాములు ,వై .సత్యనారాయణ ,ఎస్. బాలయ్య అంజి, సత్తయ్య, బాలయ్య, రాములు, తదితరులున్నారు.

మిర్యాలగూడ : మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం ఘనంగా జాతీయ యువజన దినోత్సవం నిర్వహించారు. స్వామి వివేక నంద చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ. నర్సిరెడ్డి, తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొర్ర కృష్ణకాంత్ నాయక్ మాట్లాడుతూ భారత జాతి ఔనత్యం, సాంస్కృతి గురించిప్రపంచ దేశాలకు చాటి చెప్పిన ఘనత స్వామి వివేకానందకు దక్కిందన్నారు. ఆయన ఆశయ సాధన కోసం యువత ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మెహర్ఉన్నిసా బేగం, గోపికృష్ణ, ముంతాజ్ బేగం, శ్రీనివాస్, లాలోజీ, శ్రీకాంత్, సునీత, ప్రవీణ్,సభీయా సుల్తానా అశ్విని,శారదాబాయి, విజయ, జనార్ధన్ రెడ్డి, లత తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : చిట్యాల పట్టణంలో బీజేపీ మున్సిపాలిటీ శాఖ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా స్వామి వివేకానంద 160 జయంతిని గురువారం కనకదుర్గ సెంటర్లో ఆయన చిత్రపటానికి పట్టణ అధ్యక్షులు కూరెళ్ళ శ్రీనివాస్ పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్, మాసా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో....

అసూయ, ద్వేషం,తారతమ్యాలు లేని సమాజం ఏర్పాటు కోసం వివేకనందుడు కృషి చేశారని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్కుమార్ పిలుపునిచ్చారు. వివేకానందుని 160 వ జయంతి సందర్భంగా చిట్యాల ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వరికళ్ళు గోపాల్, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్కే. షరీఫ్, నాయకులు దేశగాని బాలరాజు, గుండాల సత్తయ్య, మేకల బిక్షం, రావుల చిన్న వెంకన్న, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీహెచ్ఎస్లో..

వేదాంత యోగ తత్వశాస్త్రంలో సమాజంపై అత్యంత ప్రభావం కలిగించిన ప్రసిద్ధ ఆధ్యాత్మిక నాయకుడు, రామకృష్ణ మఠం వ్యవస్థాపకులలో ఒకరైన స్వామి వివేకానంద అని చిట్యాల జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు గోగికార్ మాధవి అన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జాతీయ యువజన దినోత్సవంగా గురువారం చిట్యాల జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాలిలర్పించి ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠశాల బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : స్వామి వివేకానంద 160 వ జయంతి వేడుకలను గురువారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మందా సత్యనారాయణ, ఎస్సై నారాయణరెడ్డి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలు వేసి కేక్ కట్ చేసి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నల్ల నరసింహ, శ్రీపతిరావు, కలమ్మ, అక్కిరెడ్డి, చంద్రయ్య, జగదీష్, జనార్దన్ రెడ్డి, భువనేశ్వరి, సరస్వతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నాంపల్లి : స్వామి వివేకానంద 160 వ జయంతి సందర్భంగా నాంపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీజేవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్, వివేకానంద ఉత్సవ సమితి అధ్యక్షులు కర్నాటి శ్రీహరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానందుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా కోశాధికారి పానగంటి మహేష్గౌడ్, బీజేపీ మండల ప్రధానకార్యదర్శి సింగారం గిరి, బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు జర్రీపోతుల శ్రీధర్, ప్రధానకార్యదర్శి మేకల శ్రీకాంత్, ఉపాధ్యక్షులు శివ, కోశాధికారి శంకర్, శివ, పొలగోని శ్రీకాంత్గౌడ్, కోటేష్యాదవ్, నాంపల్లి శివ, కోట మల్లేష్, సుధనబోయిన లింగస్వామి, శ్రీధర్రెడ్డి, ముదిగొండ సైదులు, నాంపల్లి శంకర్, రాజు, ప్రవీణ్, సాయి, విక్రమ్, పార్టీ నాయకులు, యువకులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : స్వామి వివేకనంద జయంతి వేడుకలు గురువారం మిర్యాలగూడలో ఘనంగా నిర్వహించారు. గౌరీ రెండవ పట్టణ పోలీస్ ఆధ్వర్యంలో రెండవ పట్టణ సీఐ నిగిడాల సురేష్ , ఎస్ఐ వెంకటేశ్వర్లు ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో నెల్లూరి రమేష్ బాబు, నక్క శంకర్, నాయిని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

అలగడపలో....

మండలంలోని అలగడప గ్రామంలో వివేకానంద నగర్లో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆగ్రోస్ చైర్మెన్ తిప్పనవిజయ సింహారెడ్డి, సహకార చైర్మెన్ రామకృష్ణ, బీసీ సంఘం నాయకులు శ్రీనివాస్, మండల పార్టీ బీసీ అధ్యక్షులు, సర్పంచ్ ముత్తయ్య మార్కెట్ మాజీ డైరెక్టర్లు చామర్తి వెంకటేశ్వర్లు గ్రామశాఖ



నల్లగొండ

అధ్యక్షులు చదుర్లా శ్రీనివాస్ వివేకానంద నిర్వాకులు ఆనందం రవిరాజు, సబిత, జ్యోతి, సురేష్, సుబ్బారెడ్డి గూడెం సర్పంచ్ కోటి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ : వివేకానందుని స్ఫూర్తితో యువత ముందుకు సాగాలనీ నల్లగొండ డీఎస్పీ నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు. వివేకానంద160 వ జాతీయ యువజన వారోత్సవాలను పురస్కరించుకుని జిల్లా ఎస్పీ రేమా రాజేశ్వరి ఆదేశాల మేరకు గురువారం జిల్లా కేంద్రంలో టూ టౌన్ పోలీస్శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులచే ఏర్పాటుచేసిన ర్యాలీని ప్రారంభించి మాట్లాడారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ సీఐ చంద్రశేఖర్రెడ్డి, ఎస్సై ఏమి రెడ్డి రాజశేఖరెరెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో...

జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 160వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు గాదె నరసింహ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కంబాల శివలీల, కార్యవర్గ సభ్యులు కోట సైదులు, బొలు రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ : జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా స్థానిక గిరిజన గురుకుల సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో గురువారం జాతీయ యువజన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. శ్యామల, మరియు అధ్యాపక బృందం, విద్యార్థినీలు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటం పూలమాలలు వేసి నివాళులర్పించారు .ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తాడిశెట్టి నరసింహ, కార్యదర్శి అంకం చంద్రమౌళి, మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ నియోజకవర్గ శాఖ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సమీపంలోని డాక్టర్ బాబా అంబేద్కర్ విగ్రహం దగ్గర చిత్రపతి శివాజీ మాతృమూర్తి అయిన జియాబాయ్ జయంతి, మరియు స్వామి వివేకానంద జయంతి వేడుకలను నిర్వహించారు. వారి చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బుర్రి వెంకన్న, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ ,కంబాలపల్లి వెంకటయ్య ,ఎర్ర ఆంజనేయులు, పున్న శైలజ, పగిడిమర్రి సంపూర్ణ, రేపాకుల ఆంజనేయులు యాదవ్, రేవల్లే ముత్యాలు ,ఉషారాణి, నాగేశ్వరరావు నాయక్, తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల లో స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని జాతీయ యువజన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ జి. మల్లయ్య మాట్లాడారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వాల్డాస్ రవి గౌడ్, కళాశాల అధ్యాపక బృందం బత్తుల సాయిలు, శ్రీను నాయక్, జయప్రకాష్ ,నవత, శ్రీదేవి ,అమీనా పర్వీన్ ,వెంకటేశ్వర్లు ,పద్మ ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యక్షులు ఎన్ వి టి, ఉమామహేష్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ డైరెక్టర్ రాజ్ కుమార్ రెడ్డి, తాళ్ల శ్రీధర్ గౌడ్, కృష్ణ కిషోర్, రాపోలు నిరంజన్ ,భాస్కర్ రెడ్డి ,తాళ్ల సురేష్, క్రాంతి, ఆంజనేయులు , విద్యార్థులు, క్రీడాకారులు, కళాకారులు పాల్గొన్నారు.

నకిరేకల్ : జాతీయ యువజన దినోత్సవం అయిన స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని బిజెపి నకిరేకల్ మున్సిపాలిటీ, మండల కమిటీల ఆధ్వర్యంలో వేరువేరుగా వివేకనంద జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు పలస శ్రీను గౌడ్, ఎం శ్రీనివాస్, వనం వేణు, నారగోని వెంకటేశ్వర్లు, యానాల శ్రీనివాసరెడ్డి, బుడిగుంట్ల సాయన్న, బుడిగ సైదులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలపై వ్యాసరచన పోటీలు

నవతెలంగాణ-మాడుగులపల్లి

జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా మాడుగులపల్లి మండల కేంద్రంలో గురువారం జెడ్పి హై స్కూల్ ఆవరణలో మాడుగులపల్లి ఎస్ఐ కైగూరి నరేష్ ఆధ్వర్యంలో రూరల్ సీఐ సత్యనారాయణ అధ్యక్షతన ఆరవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులకు మాదకద్రవ్యాలపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ బండి గిరి, రూరల్ ఎస్సై నరసింహ, ప్రధానోపాధ్యాయులు నరసింహ నాయక్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గాయపడిన వ్యక్తికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలోని టీపి గౌరారం గ్రామానికి చెందిన కొమ్ము సైదయ్య హైదరాబాదులో నివాసం ఉంటూ తాపీ మేస్త్రిగా బిల్డింగ్ నిర్మాణంలో పనిచేస్తూ ప్రమాదవశాత్తు బిల్డింగ్పై నుండి కింద పడటంతో చేయి విరిగిపోయింది. చికిత్స కోసం గాయపడిన వ్యక్తిని కొత్తపేటలోని పల్స్ హాస్పిటల్లో చేర్చారు. ప్రమాద సమాచారం తెలుసుకున్న నాంపల్లి జెడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వరరెడ్డి హాస్పటల్కి వెళ్లి గాయపడిన వ్యక్తిని పరమర్శించి హాస్పిటల్ ఖర్చులకోసం పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కిరణ్, ఉపాధ్యక్షుడు బొడ్డుపల్లి వెంకటయ్య, మాజీ ఉపసర్పంచ్ గొర్ల వెంకటయ్య ఒట్టికోటి నరేష్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గజ్జల గల్వాల్ రెడ్డి, చిలుకూరి దశరథ, తన్నీరు వెంకటయ్య, ఏపూరి పెంటయ్య, కొమ్ము రాములు, సుఖ నరసింహ, చిలుకూరి రవి, పోచంరెడ్డి శ్రీనివాసరెడ్డి, చేపూరి మాధవ్, పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలను ప్రారంభించిన స్వామి నాయక్

నవతెలంగాణ -తిరుమలగిరి సాగర్

మండలంలోని సపావత్ తండాలో సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామ యువత ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను వైయస్సార్ తెలంగాణ పార్టీ నాగార్జున సాగర్ నియోజకవర్గ ఇంచార్జి రమావత్ స్వామి నాయక్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామ యువత ఆధ్వర్యంలో ఆటలపోటీలను ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

కోలాట బృందానికి చీరలు పంపిణీ

నవతెలంగాణ-చింతపల్లి



చింతపల్లి మండలం వర్కాల గ్రామంలో కోలాటం నేర్చుకున్న గ్రామ మహిళలకు... కోలాట శిక్షణ పూర్తి చేసుకున్న సదర్భంగా చింతపల్లి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్రెడ్డి సహకారంతో కోలాట బృందానికి రూ.25వేల విలువైన చీరలను మహిళలకు గ్రామ సర్పంచ్ వింజమూరి రవి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో కోళాట కళాకారుల బృందానికి ఆర్థిక సాయం అందించిన దొంతం చంద్రశేఖర్ రెడ్డికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మర్ల నందయ్య, వార్డు సభ్యులు యామిని కృష్ణరెడ్డి, గండికోట సంతోష, పొలె సురేష్, వింజమూరి అంజమ్మ, గడ్డం సుమతమ్మ బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు వరికుప్పల కృష్ణ, గ్రామ పెద్దలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రేపు సంక్రాంతి ముగ్గుల పోటీలు

నవతెలంగాణ -చిట్యాలటౌన్

చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఈనెల 14న చిరుమర్తి చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్టు కౌన్సిలర్లు పందిరి గీత, జిట్ట పద్మ, సిలివేరు మౌనిక, బుద్ధ విమల, కోనేటి లింగమ్మ, పందిరి అర్చన గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మొదటి బహుమతిగా రూ.10,016, రెండవ బహుమతిగా ఇద్దరికీ 5,016, మూడవ బహుమతిగా ఇద్దరికీ 3,016లు నాలుగవ బహుమతిగా ఇద్దరికీ 2,016 ఇవ్వనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య, చిట్యాల మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి పాల్గొంటారని తెలిపారు.

ఆటల పోటీల్లో జెడ్పీ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



గత మూడు రోజులుగా దేరకొండ పట్టణంలోని బాయ్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన డివిజన్ స్థాయి ఆటల పోటీల్లో కొండమల్లేపల్లి జెడ్పీహెచ్ఎస్ చెందిన కబడ్డీ పోటీల్లో ప్రథమ బహుమతి సాధించారు. కోకో పోటీల్లో రెండవ బహుమతి, బాలికల కబడ్డీ పోటీల్లో మూడవ బహుమతి గెలుపొందారు. ఈ సందర్భంగా గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంద సత్యనారాయణ, డైరెక్టర్ సౌజన్య షీల్డ్స్ ఇచ్చి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొర్రలోకేనాయక్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జనాభా ప్రతిపాదికన బీసీలకు రిజర్వేషన్ కల్పించాలి

నవతెలంగాణ-మర్రిగూడ

బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పిలుపు మేరకు బీసీల జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం గురువారం మర్రిగూడ మండల కేంద్రంలో బీఎస్పీ మర్రిగూడ మండల అధ్యక్షుడు గిరి నరసింహ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఈసీ మెంబర్స్ పల్లేటి రవీందర్, గండు నాగేంద్రబాబు హాజరై మాట్లాడారు. బీసీలకు రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వం అన్యాయం చేస్తుందని, అత్యధిక జనాభా కలిగిన బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మండల అధ్యక్షులు భోట్ట శివ, నారపాక సైదులు, రామస్వామి, కిరణ్, ఊరుపక్క వెంకటేష్, గ్యార వెంకటేష్, నరేష్, లింగస్వామి షకీల్, గిరి,తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలో అన్నప్రాసన, అక్షరాభ్యాసం

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం కొండూరు గ్రామంలో గురువారం అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంగన్వాడి సూపర్వైజర్ యశోద హాజరై మాట్లాడారు. శిశువుకు ఆరు నెలలు నిండగానే అదనపు ఆహార మొదలుపెట్టాలని, అంగన్వాడి కేంద్రాలలో ఇచ్చే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించారు. వైద్యుల సూచనల మేరకు ప్రతిరోజు వ్యాయామం చేయాలని తద్వారా తల్లి, పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నరసమ్మ, ప్రధానోపాధ్యాయులు రమేష్, ఏఎన్ఎం అరుణ, అంగన్వాడీ టీచర్ శోభ, ఆశ వర్కర్లు గర్భిణి స్త్రీలు బాలింతలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-నకిరేకల్

ఈనెల 13 ,14 తేదీలలో రంగారెడ్డి జిల్లా మన్నెగూడలో జరిగే టీఎస్ యూటీఎఫ్ 5వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని శాలిగౌరారం మండల అధ్యక్ష, కార్యదర్శులు మహమ్మద్ రఫీ, అల్లం శంకర్ పిలుపునిచ్చారు. బుధవారం శాలిగౌరారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహాసభల గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఉద్యోగులకు రావాల్సిన డీఏ బకాయిలను వెంటనే విడుదల చేయాలి, ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బాద్యులు పుట్ట రాములు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ వెంకటేశ్వర్ రావు, జిల్లా స్టడీ సర్కిల్ కన్వీనర్ రాగి రాకేష్ కుమార్, జిల్లా మహిళ కమిటీ సభ్యురాలు చౌగోని యశోద, ప్రతినిధులు పుణ్యమూర్తి జయసాగర్, చౌగోని శ్రీనివాస్, లింగయ్య, మంజుల, సృజన, రాజేశ్వరి, శ్రీను పాల్గొన్నారు.

రక్తదానం

నవతెలంగాణ-నల్లగొండ రూరల్



రాష్ట్రశాఖ పిలుపు మేరకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నల్లగొండ బ్రాంచ్ యూత్ ఆధ్వర్యంలో గవర్నమెంట్ హైస్కూల్(డైట్) గొల్లగూడలో విద్యార్థులకు సమాజంలో యువత బాధ్యత అంశంపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెడ్ క్రాస్ చైర్మెన్ గోలి అమరేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. విద్యార్థులకు బ్లాంకెట్స్, మాస్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ డీఎస్పి నర్సింహారెడ్డి, మొగిలయ్య, సురేష్ కుమార్, జూనియర్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ రిటైర్డ్ ప్రిన్సిపల్ మందడి నర్సిరెడ్డి, జిల్లా రెడ్ క్రాస్ యూత్ కోఆర్డినేటర్ మర్రిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు నిమ్మల నిర్మల్‌రెడ్డి, ఉపాధ్యాయులు, వన్ టౌన్ టూ టౌన్, మహిళా పోలీస్ స్టేషన్, తదితర స్టేషన్‌ల సిఐలు ఆదిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, గోవి, శ్రీనివాస్, ఎస్సైలు రాజశేఖర్ రెడ్డి, సత్యనారాయణ, భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బాధితురాలికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-నల్లగొండ

గడ్డికొండారం గ్రామానికి చెందిన అలకుంట్ల వెంకన్న స్వాతి కుమారుడు దేవాన్ష్‌కి కిడ్నీ ఆపరేషన్ చేయాల్సి ఉండగా హైదరాబాద్ ప్రయివేట్ హాస్పిటల్‌లో జాయిన్ చేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన వెంకన్న ఫోన్‌లో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు, 8వ వార్డు కౌన్సిలర్, ఆర్కేఎస్ ఫౌండేషన్ చైర్మన్ పిల్లి రామరాజు యాదవ్‌ని సహాయం చేయాలనీ కోరగా గురువారం హైదరాబాద్ చైతన్యపూరి అంకురా హాస్పిటల్‌కు స్వయంగా వెళ్లి ఇరవై వేల రూపాయల చెక్ బాధితురాలికి అందజేశారు.

క్రీడాకారులలో నైపుణ్యాన్ని గుర్తించి ప్రోత్సహించాలి

దేవరకొండ : క్రీడాకారులలో నైపుణ్యాన్ని గుర్తించి వారిని ప్రోత్సహించాలని డీఎస్పీ నాగేశ్వరరావు అన్నారు. గురువారం దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డివిజన్ స్థాయి స్కూల్ గేమ్స్ ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గెలుపొందిన క్రీడాకారులను అభినందిస్తూ, ఓడిపోయిన వారు మరల గెలవడానికి ప్రయత్నం చేయాలని సూచించారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులను పంపిణీ చేశారు. బహుమతులు ప్రధాన చేసిన వారిలో ఇండియా కబడ్డీ కోచ్ జంగ్ మోహన్, దేవరకొండ సిఐ శ్రీనివాసు, స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ వి టి, ఎంఈఓ సామ్య ,వాసుదేవరావు, తాళ్ల శ్రీధర్ గౌడ్, కృష్ణ కిషోర్, ఉమా మహేష్ ,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నల్ల గోవర్ధన్, నాగేశ్వరరావు, చంద్రయ్య, లెనిన్, జయమ్మ, సౌజన్య ,కరుణాకర్ రెడ్డి ,మురళి, నిర్మల, విజయలక్ష్మి, శోభ, తదితరులు పాల్గొన్నారు

మునుగోడును ప్రగతి బాటలో నడిపించడమే లక్ష్యం

మునుగోడు : మునుగోడు నియోజకవర్గం ఏర్పడిన నుంచి నాయకులు మారారే తప్ప మునుగోడు నియోజకవర్గంకు సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతో నియోజవర్గ అభివృద్ధికి అధిక నిధులను తెచ్చి మునుగోడు నియోజకవర్గంకు ప్రగతి బాటలో నడిపించడమే తన లక్ష్యం అని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కోతులారం , చల్మెడ , వెల్మకన్నె , కొంపెల్లి , చీకటి మామిడి , చొల్లేడు గ్రామాలలో సిసి రోడ్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. చల్మెడ గ్రామంలో డప్పు కోలాట బృందాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, ఎంపీడీవో జానయ్య, పి ఆర్‌డి ఈ.రఘుపతి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బండా పురుషోత్తంరెడ్డి, వైస్ ఎంపీపీ అనంత వీణ స్వామిగౌడ్, జిల్లా నాయకులు వేమిరెడ్డి జితేందర్ రెడ్డి, జిల్లా నాయకులు పాల్వాయి జూనియర్ గోవర్ధన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పగిళ్ల సతీష్, పగిళ్ల బిక్షమయ్య, తాటికొండ సంతోష సైదులు, తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీటీసీ జన్మదిన వేడుకలు

మర్రిగూడ : మర్రిగూడ మండల జెడ్పీటీసీ, జిల్లా ఫైనాన్స్ కమిటీ మెంబర్ పాశం సురేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం మర్రిగూడ మండల కేంద్రంలో నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆయనను గజమాలతో సత్కరించి, శాలువా కప్పి కేక్ కట్ చేయించి తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. జెడ్పీటీసీ జన్మదిన వేడుకల సందర్భంగా దామెర భీమనపల్లి గ్రామ ఎంపీటీసీ సిలువేరు విష్ణు సొంతంగా మండల కేంద్రంలోని గ్రామ భారతి ఆవాస కేంద్రంలోని విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి తన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

స్వామి వారి కల్యాణం జరిగేది ఎట్లా?

- కళ్యాణ మండపం నిర్మాణంలో ఉంటే.?
- నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య.
- అధికారులు సమన్వయంతో పని చేయాలి
- జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి
- భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలిగించవద్దు
- అదనపు కలెక్టర్ భాస్కర్ రావు
- సమీక్ష సమావేశానికి పోలీసు, ఆరోగ్యశాఖ గైరు హాజరు..
- చెరువుగట్టు బ్రహ్మోత్సవాలపై సమీక్ష సమావేశం

నవ తెలంగాణ-నార్కట్‌పల్లి



దేవాదాయ శాఖ కల్యాణ మండప నిర్మాణాన్ని సుదీర్ఘకాలం పాటు చేపట్టడంతో వార్షిక బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టమైన కళ్యాణ మహోత్సవం జరిగే కళ్యాణ మండపం ఎదుట భక్తులు కూర్చునేది ఎట్లా స్వామివారి కల్యాణాన్ని జరిపించే ప్రదేశం ఎంపిక ఎలా అని నకరికల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య సందేహం వెల్లి బుచ్చరు. ఈనెల 28 నుండి మండల పరిధిలోని చెరువు గట్టులో గల శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్న సందర్భంగా బ్రహ్మోత్సవాలను విజయవంతంగా జరిపించేందుకుగాను జిల్లా స్థాయి అధికారులు ప్రజా ప్రతినిధులతో సన్నాక సమావేశాన్ని గురువారం గట్టుపై నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ వార్షిక బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టమైన కళ్యాణ మహోత్సవానికి వేలాదిమంది భక్తులు స్వామి వారి కల్యాణాన్ని తిలకించేందుకు ఇబ్బందులు కలగకుండా కళ్యాణ మహోత్సవం జరిగే ప్రదేశాన్ని దేవాదాయ శాఖ అధికారులు ఇంజనీరింగ్ విభాగం సమన్వయంతో స్థలాన్ని ఎంపిక చేయాలని సూచించారు.

అధికారులు సమన్వయంతో పని చేయాలి
జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి

శ్రీ పార్వతి జడ రామయ్య స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో గత అనుభవాలను సమీక్షించుకొని వార్షిక బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఇలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి సూచించారు. వార్షిక బ్రహ్మోత్సవాల్లో శాంతిభద్రతలు పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన అధికారులకు సూచించారు

భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలిగించవద్దు
అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు

స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలకు వస్తున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అధికారులు ప్రత్యేక చొరవతో సమన్వయం చేసుకొని వార్షిక బ్రహ్మోత్సవాలను చేయాలని పేర్కొన్నారు. పంచాయతీ రాజ్ ఆర్డబ్ల్యూఎస్ వైద్యశాఖ పోలీస్ శాఖ, పంచాయతీ వ్యవస్థ భక్తులకు కావలసిన సౌకర్యాలను గుర్తించి ముందస్తుగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

సమీక్ష సమావేశానికి పోలీసు, ఆరోగ్యశాఖ గైరు హాజరు.

వార్షిక బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసేందుకు జిల్లా స్థాయి అధికారులతో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పోలీస్ శాఖ అధికారులు కైరాజరయ్యారు. పోలీస్ శాఖ అధికారులు సీఎం ఉండడం వల్ల సమావేశానికి హాజరు కాలేదు వైద్యశాఖ జిల్లా అధికారి సమావేశానికి రాకపోవడంతో అదనపు కలెక్టర్ భాస్కరరావు జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి ఫోన్ లో వచ్చే భక్తుల కోసం లక్ష మాస్కులు సంసిద్ధం చేయాలని సూచించారు.. ఈ సన్నాహక సమావేశంలో జిల్లా గ్రంధాలయ శాఖ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి జెడ్పి సీఈవో ఇంద్రకరణ్ రెడ్డి ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, చిట్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండూరు శంకర్ ఎంపిటిసి మేకల రాజిరెడ్డి, సర్పంచ్ మలగా బాలకృష్ణ తాసిల్దార్ మురళీమోహన్ ఎంపీడీవో యాదగిరి దేవదాయ శాఖ ఈవో నవీన్ పాల్గొన్నారు.

రాజకీయంగా ప్రాధాన్యత కల్పించాలి

నవతెలంగాణ-నల్లగొండ



మాలలకు రాజకీయంగా అన్ని పార్టీలు ప్రాధాన్యత కల్పించాలని, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో మాలల పాత్ర ఎంతో ఉందని జాతీయ మాల మహానాడు అధ్యక్షులు తాళ్లపల్లి రవి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో సంఘం జిల్లా అధ్యక్షుడు చింతపల్లి బాలకృష్ణ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సంఘం జిల్లా కార్యదర్శిగా కామర్ల నరేష్‌కు నియామక పత్రం అందజేసి ఆయన మాట్లాడారు. జాతి ఐక్యత కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి మాలగడపకు చేరే విధంగా కృషి చేయాలన్నారు. మాలలపై, ఉద్యోగులపై జరుగుతున్న దాడులు తిప్పికొట్టేందుకు సన్నద్ధం కావాలని సూచించారు. జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన కామెర్ల నరేష్ మాట్లాడుతూ మాలల అభివృద్ధి కోసం తనవంతుగా పాటుపడతానని, తన ఎన్నికలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చిక్కుడు గుండాలు, గాజుల పున్నమ్మ, నగేష్, ఏకుల సురేష్, బైర వెంకన్న, భూతం అర్జున్, రాజారాం, అంబేద్కర్, స్వర్ణ, సావిత్రి, మల్లేష్, అనిల్ కుమార్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

కంటి వెలుగుతో అందత్వం దూరం

నవతెలంగాణ - చండూర్

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమం తో అన్ని వర్గాల ప్రజల్లో ఉన్న అందత్వం దూరం కావాలని ఎంపీపీ పల్లె కళ్యాణి రవికుమార్ అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమావేశ మందిరంలో అధికారులతో , ప్రజాప్రతినిధులతో కంటి వెలుగు కార్యక్రమం నిర్వహణపై జరిగిన సన్నాహ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు వృద్ధులకు, నిరుపేద ప్రజలకు కంటి సమస్యలతో ప్రజలకు కంటి వెలుగు ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యాకూబ్ నాయక్, ఎం పి ఓ స్వరూప రాణి, వైద్య సిబ్బంది అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా చూడాలి

నవతెలంగాణ-కేతపల్లి

ప్రభుత్వ పథకాలు అర్హులైన పేద ప్రజలందరికీ అందేలా చూడాలని రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ చెప్పారు. కేతేపల్లి మండలం సర్వేసభ్య సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న లింగయ్య యాదవ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు పరుస్తున్న అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలు దేశానికి ఆదర్శనీయమన్నారు. అధికారులు ప్రభుత్వ పథకాలను పారదర్శకంగా అమలు చేయాలని చెప్పారు. మండలంలోని వివిధ గ్రామాలలో నెలకొని ఉన్న సమస్యలపై ప్రజాప్రతినిధులు అధికారులను ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెరుమాళ శేఖర్, తాసిల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ , ఎంపిపి బసక మాధవి, పిఎసిఎస్ చైర్మెన్ బోళ్ల వెంకట్ రెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటిసి సభ్యులు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సావిత్రి భాయ్ ఫూలే అవార్డ్ గ్రహీతకు సన్మానం

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఇటీవల హైదరాబాద్ రవీంద్ర భారతిలో బీసీ మహిళ సంఘాల ఆధ్వర్యంలో సావిత్రి భాయ్ ఫూలే అవార్డ్ అందుకున్న ఆర్డీఓ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ తుమురు గోటి కల్పనని గురువారం ఆర్డీఓ కార్యాలయ సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డీఏఓ పి.రాధ, బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేష్ మాట్లాడుతూ వృత్తి నిబద్ధతతోనే ఉద్యోగులకు గుర్తింపు లభిస్తుందని అన్నారు. సావిత్రి భాయ్ ఫూలే పేరిట మహిళలకు అవార్డులు అందించడం హర్షణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా సైదులు, పసుల కాశీ యాదవ్, పీ. కల్పన, సయ్యద్ జమాల్, జూనియర్ అసిస్టెంట్ మౌలానా, రాములమ్మ, సీనియర్ అసిస్టెంట్ సుజాత, సర్వే హారిక, జూనియర్ అసిస్టెంట్ అఖిల్, జూనియర్ అసిస్టెంట్ రాజేష్, సత్య, ఆపరేటర్స్ యాకూబ్, బిక్షం, స్వాతి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తండాలను గ్రామపంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌దే

నవతెలంగాణ-దేవరకొండ

తండాలను గ్రామపంచాయతీలుగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం మన ఊరు -మన ప్రభుత్వం- మన పథకాలు- కార్యక్రమంలో భాగంగా మండలంలోని వెంకట్ తండాలో రూ. 20 లక్షల అభివృద్ధి పనులకు, పాతలవత్ తండాలో రూ .20 లక్షలతో చేపట్టి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. గిరిజనుల జీవితాల్లో వెలుగు నింపిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. తమ తండాలను, గూడాలను తామే అభివృద్ధి చేసుకునే అవకాశం కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్లగాసు జాన్ యాదవ్, జెడ్పిటిసి మార్వాకుల అరుణ సురేష్ గౌడ్, పిఎసిఎస్ చైర్మెన్ పల్లా ప్రవీణ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, రైతుబంధు అధ్యక్షుడు సిరందాసు కృష్ణయ్య, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నేనావత్ శ్రీను నాయక్, సర్పంచులు బాల్య నాయక్, పాప్తల వత్ పద్మ దశరు నాయక్, నేనా వత్తు బాలాజీ, చింతపల్లి పుల్లయ్య, నాగవరం ప్రభాకర్‌రావు, ఎంపీడీవో శర్మ, పంచాయతీరాజ్ డీఈ లింగారెడ్డి, ఏఈ శంకర్, బొడ్డుపల్లి కృష్ణ, లక్ష్మణ్, నరియానాయక్, గోపాల్, జనార్దన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

'శాంతినికేతన్'స్కూల్‌లో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-దామరచర్ల

దామరచర్ల మండల కేంద్రంలోని శాంతినికేతన్ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్రాంతి పండుగ విశిష్టతను వివరిస్తూ వివిధ రంగులతో రంగ వల్లులను అందంగా తీర్చిదిద్దారు. ఈ పోటీలలో మొదటి బహుమతిని ఏ. నందిని, ద్వితీయ బహుమతిని ఎన్ .నిహారిక, తృతీయ బహుమతిని జ్యోతికలు గెల్చుకోగా ప్రధానోపాధ్యాయులు లిమామేరీ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ, దుర్గా, వెంకట్, శ్రీను, హనుమాన్, రెడ్డి, జాన్ పీటర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి వేడుకలకు ఆత్మీయఅతిథిగా మూసా అలీఖాన్

నవతెలంగాణ-మిర్యాలగూడ

సూపర్ స్టార్ ఆర్ట్ క్రియేషన్స్, కళాసాధన ఫౌండేషన్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాల భారీ వేడుకకు ఆత్మీయ అతిథిగా మిర్యాలగూడకు చెందిన నటుడు, నిర్మాత, సామాజిక సేవకుడు మూసా అలీఖాన్ హాజరుకానున్నారు. ఈ మేరకు సంస్థ ప్రతినిధుల నుండి మూసా అలీఖాన్‌కు ఆహ్వానం లభించింది. హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సిటీ కల్చరల్ కేంద్రంలో జనవరి 12న గురువారం సాయంత్రం జరగనున్న కళా సేవా రత్న పురస్కారాల ప్రదానోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అసెంబ్లీ ఏసీపీ రాందాస్, గౌరవ అతిథిగా నటుడు, నిర్మాత నాగేంద్ర శర్మతో పాటు పలువురు ప్రముఖ నటులు హాజరవుతున్న ఈ వేడుకలలో ఆత్మీయ అతిథిగా మూసా ఆలీఖాన్ పాల్గొంటున్నారు. వివిధ రంగాలలో సేవలు అందించిన వారికి ప్రముఖుల చేతుల మీదుగా కళా సేవా రత్న అవార్డ్స్ అందించనున్నారు. సినిమా రంగంతో పాటు సేవారంగంలోనూ మిర్యాలగూడకు చెందిన మూసా అలీఖాన్ అందించిన ఎన్నో సేవలను గుర్తించి పలు సంస్థలు తమ కార్యక్రమాలకు ఆత్మీయ అతిథిగా విశిష్ట అతిథిగా ఆహ్వానిస్తుండడం విశేషం. ఎంతోమంది పేద కళాకారులకు, సమాజంలోని పేద ప్రజలకు మూసా అలీ ఖాన్ విశేషమైన సేవలు అందిస్తూనే ఉన్నారు. స్వయంకృషితో అంచెలంచెలుగా ఎదుగుతూ, ఎదిగిన కొద్ది ఒదుగుతూ ఎంతోమంది కళాకారులకు అండగా నిలుస్తున్నారు మూసా అలీఖాన్. సినిమా రంగంలో తనకంటూ ఓ ప్రత్యేకత గుర్తింపును పొందిన మూసా అలీఖాన్ హైదరాబాదులో జరిగే అనేక సినిమా వేడుకలకు, ఇతర సామాజిక సేవా కార్యక్రమాలకు ఆత్మీయ అతిథిగా పాల్గొంటుండడం ఆయన సేవా దృక్పథానికి నిదర్శనం. మిర్యాలగూడకి ఓ సరికొత్త గుర్తింపుని తీసుకువచ్చిన ఘనత ఆయన సొంతం. ఈ సందర్భంగా మూసా అలీ ఖాన్ మాట్లాడుతూ తన సేవలను, సినీ రంగంలో తాను చేస్తున్న ఎన్నో కార్యక్రమాలను గుర్తించి తనను ఆత్మీయ అతిథిగా ఆహ్వానం పలికిన సూపర్ స్టార్ ఆర్ట్ క్రియేషన్స్, కళాసాధన ఫౌండేషన్ నిర్వాహకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 2కే ఫ్రీడం రన్

నవతెలంగాణ-చిట్యాలటౌన్

జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలో ఎస్సై ఎన్.ధర్మ ఆధ్వర్యంలో 2కె ఫ్రీడం రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నార్కట్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ శివరాం రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ శివరాంరెడ్డి, ఎస్సై ఎన్.ధర్మ మాట్లాడుతూ యువత దేశానికి ఆదర్శంగా నిలవాలని, వారి ఆశయాలు భావితరాలకు ఆశయ సాధనగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కూరెల్ల లింగస్వామి, కౌన్సిలర్లు కోనేటి కృష్ణ, గ్రంథాలయ కమిటీ చైర్మెన్ దాసరి నరసింహ, నాయకులు బోయపల్లి శ్రీనివాస్, జయారపు శివప్రసాద్, సిలివేరు శేఖర్, గంట్ల శ్రీనివాస్‌రెడ్డి, ఇబ్రహీం, యువజన సంఘాల నాయకులు మేడి హరికృష్ణ, జీట్ట బిక్షం, యువకులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాలివ్వాలి

నవతెలంగాణ-వేములపల్లి

అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు అందించాలని సిపిఎం మండల కార్యదర్శి పాదూరు శశి రెడ్డి అన్నారు .గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మొల్కపట్నం,ఆగామోత్కూర్,బొమ్మకల్,సల్కునూర్ తదితర గ్రామాల్లో భూములు కొనుగోలు చేసి లబ్దిదారులను ఎంపిక చేసి పట్టా సర్టిఫికేట్లు అందజేశారన్నారు.

మహిళామణులకు ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని నల్లగొండ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో గురువారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. 48వ వార్డ్ కౌన్సిలర్ యామ కవిత, మేనేజర్ శైలజ లు న్యాయ నేర్ణతలు వ్యవహరించారు. ఈ ముగ్గుల పోటీలలో 80 మంది మహిళలు పాల్గొన్నారు. వీరిలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ, 2 కన్సోలేషన్ బహుమతులను అందజేశారు. అంతేకాకుండా పోటీలలో పాల్గొన్న ప్రతి మహిళకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కె.వి.రమణాచారి, కో ఆప్షన్ సభ్యులు కొండూరు సత్యనారాయణ, మున్సిపల్, మెక్మా సిబ్బంది, మహిళలు, రిసోర్స్ పర్సన్ లు తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ఆర్టీసీ ఆధ్వర్యంలో వికలాంగులకు బస్‌పాస్ మేళా

నవతెలంగాణ-నాగార్జునసాగర్

టీఎస్ఆర్టీసీ నల్గొండ డిపో వారి ఆధ్వర్యంలో వికలాంగుల బస్సు పాస్ మేళా కార్యక్రమాన్ని నేడు ఉదయం 9 గంటలకు హిల్ కాలనీ బస్ స్టాండ్ మరియు పైలాన్ బస్ స్టాండ్ వద్ద నిర్వహించడం జరుగుతుందని నందికొండ మున్సిపాలిటీ చైర్పర్సన్ కర్ణ అనుషారెడ్డి తెలిపారు. 3000 రూపాయల పెన్షన్ వచ్చేవారు తమ యొక్క సదరం సర్టిఫికెట్లు చిన్నది, పెద్దది రెండు జిరాక్స్ ,మరియు ఆధార్ కార్డు జిరాక్స్ ,ఒక ఫోటో, 50 రూపాయలు తీసుకొని హిల్ కాలనీ బస్టాండ్ మరియు పైలాన్ బస్టాండ్ ల వద్దకు రావాలని కోరారు.

సమాజసేవలో యువకులు భాగస్వామ్యం కావాలి :డీఎస్పీ

- పోలీసుల ఆధ్వర్యంలో 2కే రన్

నవతెలంగాణ-మిర్యాలగూడ

సమాజసేవలో యువకులు భాగస్వామ్యం కావాలని డీఎస్పీ వెంకటేశ్వరరావు కోరారు. యూత్ డే సందర్భంగా గురువారం మండలంలోని అనంతపురం నుండి ఆలగడప టోల్గేట్ వరకు గురుకుల పాఠశాల విద్యార్థులతో టూకే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఊపి టూకే రన్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసి మాట్లాడారు. విద్యార్థులు సామాజిక స్పృహ కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ సత్యనారాయణ, ఎస్ఐలు నరసింహులు, రవికుమార్, శ్రీనివాస్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



జిల్లా వాయిస్ ఆఫ్ తెలంగాణ టీచర్ కమిటీ సభ్యులుగా ఖైరోద్దీన్

నవతెలంగాణ-చండూర్

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నలగొండ జిల్లా శాఖ కార్యాలయంలో ఇటీవల జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బంగారుగడ్డ మండలం చండూరు కు చెందిన ఎండి ఖైరొద్దీన్ ని జిల్లా వాయిస్ ఆఫ్ తెలంగాణ టీచర్ కమిటీ సభ్యులుగా, గట్టుప్పల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే లింగస్వామి ని అకాడమిక్ కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శి రామలింగయ్య ఉన్నారు.

స్వామి వివేకానంద 160వ జయంతి

నవతెలంగాణ-డిండి

స్వామి వివేకానంద 160 వ జయంతి వేడుకలను డిండి మండల కేంద్రంలోని స్థానిక చౌరస్తా లో వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిండి మండల కేంద్రంలొ నెహ్రూ యువక కేంద్ర నల్గొండ వారి సౌజన్యం తొ 2 రోజులు గా నిర్వహిస్తున్న క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలలో గెలుపొందిన విద్యార్థుల కు స్థానిక ఇజె గార్డెన్ ఫంక్షన్ హాల్ లో బహుమతులు, సర్టిఫికెట్స్ అందచేశారు. స్వామి వివేకానంద 39వ ఏటనే భారతదేశాన్ని కాలినడకన 4సార్లు పర్యటించి ప్రతీ భారతీయుడిని తట్టలేపి విస్వాసన్ని నింపుకొని విజయం కోసమే పోరాడేలా తయరు చేసి దేశంకోసమే తపించి తలంచి అశువులు భాసిన వీరుడు స్వామి వివేకానంద అన్నారు. ఈ కార్యక్రమం లొ బిజెపి దేవరకొండ అసెంబ్లీ కన్వినర్ ఎటి కృష్ణ. రాష్ట్ర నాయకులు కెతావత్ లాలూ నాయక్.యంపిటిసీ ఎటి రాధిక, ఎలకుర్తి రమేష్, సంతోష్ చారి, గాయాల రాఘవేంద్ర, నెహ్రూ యువక కేంద్ర నల్గొండ జిల్లా అధికారి ప్రవీణ్ సింగ్, కొండా నాయక్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నరసింహ, మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కరుణాకర్ రెడ్డి, పెంటావతి, రేణయ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల పట్ల చిన్నచూపు చూస్తున్న ప్రభుత్వం

నవతెలంగాణ-మర్రిగూడ

కేంద్ర ప్రభుత్వం రైతుల పట్ల చిన్నచూపు చూస్తున్నదని సిపిఐఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య అన్నారు. గురువారం మర్రిగూడ మండల కేంద్రంలో సిపిఐ ఎం మండల కమిటీ సభ్యులు కొట్టం యాదయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతు పండించిన పత్తి క్వింటాకు 15000 రూపాయలు చెల్లించి రైతులను ఆదుకోవాలని, ఏక కాలంలో రైతు రుణమాఫీ అమలు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.57 సంవత్సరాల నిండిన వయోవృద్ధులకు పింఛన్ సౌకర్యం కల్పించాలని కోరారు. పెండింగ్లో ఉన్న పెన్షన్లను సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు.దళితులకు మూడు ఎకరాల భూమి, ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు ఇవ్వాలని పేర్కొన్నారు.మునుగోడు ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం మండల కమిటీ సభ్యులు మై ల సత్తయ్య, ఉప్పునూతల వెంకటయ్య, చెల్లం ముత్యాలు, గిరి వెంకటయ్య, వట్టిపల్లి హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

మాధవసేవే -మానవ సేవ

నవతెలంగాణ-మర్రిగూడ

మానవసేవే-మాధవ సేవ అని మర్రిగూడ మండల జడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి అన్నారు. గురువారం మర్రిగూడ మండల కేంద్రంలో "యూత్ ఫర్ బెటర్ సొసైటీ" ఆధ్వర్యంలో నిర్వహించిన స్వామి వివేకానంద 160వ జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా యూత్ ఫర్ బెటర్ సొసైటీ సభ్యులు మాట్లాడుతూ సేవే మార్గంగా తమ యూత్ ముందుకు వెళుతుందన్నారు. వివేకానంద జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామని అన్నారు.గురువారం దాదాపు 80 మంది రక్తదానం చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ బెటర్ సొసైటీ సభ్యులు, యువత,గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీలకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

కేజీబీవీలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి వడిత్యా రాజు అన్నారు. బుధవారం యూటీఎఫ్ సీనియర్ నాయకులు కరుముల శ్రీనివాస్‌రెడ్డి, గారపాటి విజయభారతిల ఆర్థిక సహకారంతో పదివేల రూపాయల విలువచేసే బీరువాను కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయానికి ఆ సంఘం తిరుమలగిరి సాగర్ మండలశాఖ పక్షాన అందించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి వడిత్య రాజు మాట్లాడుతూ కస్తూర్బా గాంధీ పాఠశాలలలోమౌలిక వసతుల



కొరత కారణంగా ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం వచ్చే విద్యా సంవత్సరం నాటికి అన్ని పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కట్టెబోయిన సైదులు, మండలశాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎరనాగుల సైదులు, మోతిలాల్, నాయకులు బాలకృష్ణ, నరేషాచారి, రెడ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన డీఎస్పీ

నవతెలంగాణ-నాగార్జునసాగర్



నాగార్జునసాగర్ సర్కిల్ పోలీస్ అధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి యువజన దినోత్సవం సందర్భంగా మెగా రక్త దాన శిబిరాన్ని డీఎస్పీ వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్కిల్ సి.ఐ నాగరాజు, స్థానిక ఎస్ఐ రాంబాబు రక్తదానం చేశారు. అనంతరం డీఎస్పీ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నందికొండ కౌన్సిలర్లు, యువకులు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శాస్త్ర పాఠశాలలో ఘనంగా సంక్రాంతి వేడుకలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

శాస్త్ర పాఠశాలలో సంక్రాంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టూ టౌన్ సీఐ నిగడాల సురేష్ పాల్గొని మాట్లాడారు. పండుగలు మన సంస్కృతి సంప్రదాయాలను తెలియజేస్తాయన్నారు. సంక్రాంతి ప్రజల జీవితాల్లో వెలుగునునింపుతుందని, రైతులకు పంట చేతి కంది నూతన ఉత్సాహంతో మరింత ముందుకు కదులుతారని అన్నారు. విద్యార్థులు వేసిన భోగి మంటలు, చిన్ని కృష్ణుల వేషధారణలు ఎంతగానో ఆకట్టుకున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీధర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ మోహనకృష్ణ, ఇన్‌చార్జి సింధు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

స్వామి వివేకానంద 161 వ జయంతి ఉత్సవాలను మండలంలోని ఆలగడప గ్రామంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ తిప్పని విజయసింహారెడ్డి పాల్గొని వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆనందపు రవి రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మారం శ్రీనివాస్, కుక్కల సతీష్, పిఎసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, నాయకులు గజ్జల జయమ్మ, కోటిరెడ్డి, పూసపాటి రాజు, చామర్తి వెంకటేశ్వర్లు, చింతల వెంకటేశ్వర్లు, నిమ్మల ముత్తయ్య శ్రీను, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.